ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275


# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily | తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

సోమవారం | 06-01- 2025 సంపుటి: 15 , సంచిక: 278, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



# ఏడాదిలో 55,143 కొలువులు

## ఇది దేశంలోనే రికార్డు

- మార్చి 31లోగా గ్రూప్-1 నియామకాలు పూర్తి జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ
- కష్టంతో పాటు కమిట్మెంట్ ఉంటేనే విజయం వరిస్తుంది
- కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించేది యువత భవిష్యత్ కోసమే
- బీహార్ స్ఫూర్తిగా తెలంగాణ సివిల్స్ అభ్యర్థులకు ప్రోత్సాహకాలు
- రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, జనవరి 5 (ప్రజాకలం ప్రతినిధి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిలో 55,143 ఉద్యోగాలు ఇచ్చామని, ఇది దేశంలోనే రికార్డు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గ్రూప్ 1 పై కుట్రలన్నీ చేదించి పరీక్షలు నిర్వహించాము ని.. ఈ విషయంలో కోర్టులు ప్రభుత్వానికి అండగా నిలిచాయని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

# భాష ఆగిపోతే.. శ్వాస ఆగిపోయినట్టే

- తెలుగు వెలుగే నా ఉన్నతికి కారణం
- కళారుపాలు సామాజిక పునాదులు
- తెలుగు భాషకు మనమంతా వారసులం
-మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు




హైదరాబాద్, జనవరి 5 (ప్రజాకలం ప్రతినిధి): భాష ఆగిపోతే.. శ్వాస ఆగిపోయినట్టే.. మాతృభాష మర్చిపోతే.. మాతృబంధం విడిచిపోయినట్టేనని మాజీ ఉపరాష్టపతి వెంకయ్య నాయుడు అన్నారు. హైదరాబాద్ వేదికగా అంతర్జాతీయ తెలుగు మహాసభలు నిర్వహించారు. మహాసభల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పాల్గొన్నారు. 1992లో అప్పటి సీఎం ఎన్టీఆర్ ఈ సభలను అమెరికాలో ప్రారంభించారని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. ఆనాటి సమావేశంలో తాను కూడా పాల్గొన్నానని గుర్తుచేసుకున్నారు. ప్రపంచ తెలుగు సమాఖ్య.. భాషాభివృద్ధికి వారధిగా నిలుస్తోందన్నారు. కళారూపాలు సామాజిక పునాదులుగా నిలుస్తాయ.. కళారుపాల స్ఫూర్తిని అందరూ అందిపుచ్చుకోవాలని వెంకయ్య పిలుపునిచ్చారు. దేశభక్తిని ప్రేరేపించడంలో కళారుపాల పాత్ర నిరుపమానిదన్నారు. కళలు ప్రజలను కార్యోన్ముఖులను చేస్తాయని చెప్పారు. అరుదైన కళలను ముందు తరాలకు అందజేయాల్సిన బాధ్యత మనదేనని ఆయన పేర్కొన్నారు. దేశ, విదేశాల్లోని తెలుగువారిని ఒకే వేదికపైకి తీసుకురావడం హర్షణీయం అన్నారు. మాతృభాష.. మన సంస్కృతిని తనలో ఇముడ్చుకున్నది.. మన అమ్మభాషను మనం ప్రేమించపోతే ఇంకెవరు ప్రేమిస్తారు? అని ప్రశ్నించారు. మాతృభాషలో మాట్లాడటం మన అలవాటుగా మారాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి భాషకు ఓ ప్రత్యేకత ఉంది.. తెలుగు మరింత విలక్షణమైనదన్నారు. అలంకారాలు.. తెలుగు భాషకు ఎంతో అందాన్ని తెచ్చాయని చెప్పారు. జీవిత అర్థాన్ని తెలిపే ఎన్నో సామెతలు మన భాషలో ఉన్నాయని పేర్కొన్నారు.

తెలుగు వెలుగే నా ఉన్నతికి కారణమైందని వెంకయ్య నాయుడు సూచించారు. తెలుగు ప్రపంచంలోనే రెండో ఉత్తమ లిపిగా నిలిచిందన్నారు. ప్రపంచంలో మొదటి ఉత్తమ లిపిగా కొరియన భాష నిలిచింది. మన వేష, భాషల పట్ల మనకు ఆత్మవిశ్వాసం ఉండాలన్నారు. తెలుగు భాషకు మనమంతా వారసులం.. మన పిల్లలకు అందించాలని పిలుపునిచ్చారు. టాగోర్, సుబ్రహ్మణ్య భారతి వంటి వారు తెలుగు గొప్పదనాన్ని చాటి చెప్పారని కొనియాడారు. ఇటాలియన్ ను తెలుగు ఆఫ్ సౌత్ అని చెప్పుకునే రోజు రావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆకాంక్షించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

నలుగురు మావోయిస్టులు మృతి



2లో

# గుజరాత్‌లో కుప్పకూలిన హెలికాప్టర్

- ముగ్గురు మృతి




గాంధీనగర్: ఇండియన్ కోస్ట్ గార్డ్ అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ ధృవ్ ఆదివారం గుజరాత్ లోని పోర్‌బందర్‌లో సాధారణ శిక్షణ సమయంలో కూలిపోయింది. పోర్‌బందర్‌లోని కోస్ట్‌గార్డ్ ఎయిర్ ఎన్‌క్లేవ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. చాపర్‌లో ఇద్దరు పైలట్‌లతో సహా ముగ్గురు సిబ్బంది ఉన్నారు. "గుజరాత్ లోని పోర్‌బందర్‌లో ఇండియన్ కోస్ట్ గార్డ్ హెలికాప్టర్ కూలిపోవడంతో ముగ్గురు సిబ్బంది మరణించారు" అని ఒక పోలీసు అధికారి వార్తా సంస్థ పిటిఐకి తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ప్రమాదానికి గురైంది. విమానంలో ఇద్దరు పైలట్లు, మరో ముగ్గురు ఉన్నారు.

తరువాయి 2వ పేజీలో...

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది రేవంత్ రెడ్డి

-హామీలు అమలయ్యేదాక వెంటపడతాం: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు



2లో

# నేడు చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం

హైదరాబాద్, జనవరి 5 (ప్రజాకలం ప్రతినిధి): చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రధాని నరేంద్రమోదీ సోమవారం జాతికి అంకితం చేయనున్నారు. ఢిల్లీ నుంచి ఆయన వర్చువల్‌గా టెర్మినల్‌ను ప్రారంభించనున్నారు. చర్లపల్లిలో జరిగే కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, కిషన్‌రెడ్డి, బండి సంజయ్, సోమన్న, ఎంపీలు, ఎమ్మెల్యేలు, దక్షిణ మధ్య రైల్వే అధికారులు పాల్గొననున్నారు. దేశంలోని పలు రైల్వే ప్రాజెక్టులతో పాటు చర్లపల్లి ప్రధాని ప్రారంభిస్తారు. రూ. 430 కోట్ల అంచనా వ్యయం తో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ అందుబాటులోకి వస్తుండడంతో నగరంలో రైళ్ల ట్రాఫిక్ రద్దీ సమస్యలు తీరనున్నాయి.




# సింగిల్ విండోలో అనుమతులిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి



## ప్రపంచంలోని తెలుగువారు పెట్టుబడులు పెట్టండి
## ప్రపంచ తెలుగు సమాఖ్య ముగింపు సభలకు హాజరు

హైదరాబాద్, జనవరి 5 (ప్రజాకలం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు పోటీ అని చాలామంది అంటుంటారని, కానీ.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కలిసి ప్రపంచ దేశాలతో పోటీపడేలా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆ దిశగా ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ, తెలంగాణ పోటీ పడే కన్నా.. రెండు రాష్ట్రాలు కలిసి అభివృద్ధి పథం వైపు నడిస్తే కచ్చితంగా ప్రపంచంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రాలుగా రాణిస్తాయని పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య ఏమైనా సమస్యలున్నా.. చర్చించుకుని పరిష్కరించుకుందామని అన్నారు. దేశాల మధ్య యుద్ధాలు తలెత్తినప్పుడు కూడా చర్చల ద్వారా పరిష్కారమైన సందర్భాలున్నాయని, రాష్ట్రాల మధ్య సమస్యలను పరిష్కరించుకోడానికి ఆ విధంగా ఆలోచన చేయలేమా! అని వ్యాఖ్యానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల ముగింపు ఉత్సవానికి సీఎం రేవంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత నార్నే విజయలక్ష్మి సంపాదకత్వంలో వెలువడిన "తెలుగుదనం– తెలుగు ధనం" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ సినీనటులు జయప్రద, జయసుధ, మురళీమోహన్, సాయికుమార్, నిర్మాత అశ్వినీదత్ తదితరులను సత్కరించారు.

తరువాయి 2వ పేజీలో...

# ఏడాదిలో 55,143 కొలువులు

మొదటి పేజీ తరువాయి...

మార్చి 31లోగా ఈ నియామకాలు పూర్తి చేస్తామని చెప్పారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. బీహార్స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ సివిల్స్ అభ్యర్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. ప్రజాభవన్ లో జరిగిన 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. సివిల్స్ మెయిన్స్ క్వాలిఫై అయి.. ఇంటర్వ్యూకు ఎంపికైన 20 మంది అభ్యర్థులకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈసందర్భంగా సీఎం రేవంత మాట్లాడుతూ 'ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసమే తెలంగాణ సాధించుకున్నం. గత పదేండ్లలో ఉద్యోగాల భర్తీ లేకపోవడంతో నిరుద్యోగులు ఎంతో నష్టపోయారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. సివిల్స్ లో మన రాష్ట్ర అభ్యర్థులు ఎక్కువ మంది రాణించాలని మా ఉద్దేశం. వెనుకబడిన రాష్ట్రమైన బీహార్ నుంచి అత్యధికంగా సివిల్స్ లో రాణిస్తున్నారు. అలాంటి ప్రత్యేక శ్రద్ధ మన రాష్ట్రంలో కూడా ఉండాలని, వారికి ఆర్థికంగా సహకారం అందించాలని రాజీవ్ సివిల్స్ అభయహస్తం ద్వారా రూ. లక్ష సాయం అందిస్తున్నాం. ఇది ఆర్థిక సాయం కాదు.. ప్రభుత్వం వారికి అందిస్తున్న ప్రోత్సాహంగా భావించాలి. కష్టంతో పాటు కమిట్మెంట్ ఉంటేనే విజయం వరిస్తుంది. ఇంటర్వ్యూకు వెళ్లే ప్రతీ ఒక్కరూ సివిల్స్ లో సెలెక్ట్ కావాలి' అని ఆకాంక్షించారు.

## ఇష్టం లేక అడ్డుకునే కుట్ర

'దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటి ఏడాదిలోనే 55,143 ఉద్యోగ నియామకాలు చేపట్టాం. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచింది. గతంలో ఎన్నడూ 563 గ్రూప్ ఎ ఉద్యోగా లు ఇవ్వలేదు. 14 ఏండ్లుగా వీటి నియా మకాలు చేపట్టలేదు. ఇన్ని ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టం లేక అడ్డుకునే కుట్రచేశారు. ఈ ప్రభుత్వం ఆలోచించేది యువత భవి ష్యత్ కోసమే. సివిల్స్ కు ప్రిపేర్ అయ్యే ∩ అభ్యర్థులను అన్నిరకాలుగా ప్రోత్సహిం చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దేశంలో అత్యధికంగా మన రాష్ట్రం నుంచి సివిల్స్ లో ఎంపికవుతారని గర్వంగా చె ప్పుకునే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి స్తున్న. తెలంగాణ అధికారులు కేంద్రంలో ఉన్నా రాష్ట్రం కోసం కృషి చేయాలి' అని సీఎం రేవంత్ అన్నారు.

## సింగరేణిని రాజకీయాల కోసం వాడుకోం: భట్టి

సివిల్స్ లో మన రా ష్ట్రానికి మంచి పేరు తెచ్చే విద్యార్థులను ప్రోత్సహించాలని నిర్ణ యించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యా వ్యవస్థపై దృష్టి పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ ఏడాది 20 మంది విద్యార్థులు సివిల్స్ ఇంటర్వ్యూకు వెళ్లిన విషయం గర్వంగా ఉందని అన్నారు.

వారు సెలక్ట్ అయితే మరింత సంతోషం అని తెలిపారు. ఇంటర్వ్యూలకు వెళ్లే వారికి ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ గెస్ట్ హౌస్ లలో వసతి కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. సింగరేణిని రాజకీయాలకోసం వాడుకోమని, సింగరేణిని ప్రపంచంలో అగ్రగామి సంస్థగా నిలబెడతాం అని స్పష్టం చేశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

## - నలుగురు మావోయిస్టులు మృతి

దంతెవాడ (ఛత్తీస్‌గఢ్): ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా బలగాలు జరిపిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మరణించారని సీనియర్ పోలీసు అధికారి ఆదివారం తెలిపారు.



ఎదురుకాల్పుల్లో జిల్లా రిజర్వ్ గార్డ్ కి చెందిన ఒక హెడ్ కానిస్టేబుల్ కూడా మరణించాడని ఆయన చెప్పారు. నారాయణపూర్–దంతేవాడ జిల్లాల సరిహద్దులో దక్షిణ అబుజ్‌మాద్‌లోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం భద్రతా సిబ్బంది ఉమ్మడి బృందం నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్‌లో ఉన్నప్పుడు కాల్పులు జరిగినట్లు అధికారి తెలిపారు. శనివారం అర్ధరాత్రి ఎదురుకాల్పులు నిలిచిపోవడంతో నలుగురు నక్సలైట్ల మృతదేహాలు, ఎకె–47 రైఫిల్, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్ తో సహా ఆటోమేటిక్ ఆయుధాలను ఘటనా స్థలం నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో ఈ ఏడాదిలో ఇదే తొలి ఎన్‌కౌంటర్. అబుజ్మద్ ఛత్తీస్‌గఢ్‌లో చాలా కాలంగా మావోయిస్టులకు బలమైన కోటగా ఉంది. ఈ ప్రాంతం గోవా కంటే పెద్దది. బస్తర్‌లోని నారాయణపూర్ జిల్లాలోని మావోయిస్టుల ప్రభావిత ప్రాంతంలో ఉంది. ఇది ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, దంతేవాడ, కంకేర్ జిల్లాల్లో మహారాష్ట్రలోని గఢ్చిరోలిలో కొంత భాగం కూడా విస్తరించి ఉందని అధికారులు వెల్లడించారు .

# గుజరాత్‌లో కుప్పకూలిన హెలికాప్టర్

## - ముగ్గురు మృతి

మొదటి పేజీ తరువాయి...

ఇండియన్ కోస్ట్ గార్డ్ ఈ ఘటనపై దర్యాప్తు చేస్తోంది.

గత ఏడాది వరుస ప్రమాదాల తర్వాత హెచ్ఏఎల్ ప్రారంభించిన మిలిటరీ ఫ్లీట్‌లో కీలకమైన భద్రతా అప్‌గ్రేడ్ పూర్తయింది. స్థానికంగా తయారు చేయబడిన ఛాపర్‌లపై ఏర్పాటు చేసిన అప్‌గ్రేడ్ కంట్రోల్ సిస్టమ్ వాటి ఎయిర్‌వర్థినెస్‌ను మెరుగుపరుస్తుందని భావిస్తున్న సమయంలో ఈ సంఘటన జరిగింది. ధృవ్ ఫ్లీట్, విపరీతమైన డిజైన్ సమస్యతో బాధపడుతోంది. ప్రమాదాలు దాని విమాన భద్రతా రికార్డును ప్రశ్నార్థకం చేసిన తర్వాత గత సంవత్సరం చాలాసార్లు గ్రౌండ్ చేయబడింది. నెలరోజుల క్రితం కూడా ఇలాంటి ఘోరమే

సెప్టెంబరులో, ధృవ్ అధునాతన తేలికపాటి హెలికాప్టర్ పోర్‌బందర్ సమీపంలో అరేబియా సముద్రంలో కూలిపోయింది. ఈ సంఘటనకు ప్రతిస్పందనగా, కోస్ట్ గార్డ్ ద్వారా పొందిన అంతర్గత కమ్యూనికేషన్ ప్రకారం, ఫ్లయింగ్ కంట్రోల్స్, ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌పై దృష్టి సారించి, దాని ఫ్లీట్‌లో ఒక–పర్యాయ భద్రతా తనిఖీని ఆదేశించింది. నౌకాదళం తాత్కాలికంగా నిలిపివేయబడింది. కోస్ట్ గార్డ్ 16 లను నిర్వహిస్తోంది. వీటిని బెంగళూరుకు చెందిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ డిజైన్ చేసి తయారు చేసింది.




# వాసవీ శ్రీ నిలయం లో ఘనంగా సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు

-సావిత్రీ బాయి స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- స్త్రీ విద్యతోనే సమున్నత సమాజ స్థాపన

- ఐపిఎస్ అధికారి శిరీష రాఘవేంద్ర


హైదరాబాద్, జనవరి 5 (ప్రజాకలం ప్రతినిధి):

భారతదేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీ వాది అయిన సావిత్రి బాయి పూలే 194 వ జయంతి కార్యక్రమం మాభూమి సాహితీ సాంస్కృతిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో చింతలకుంట లోని వాసవి శ్రీ నిలయంలో జరిగింది. గతంలో షి టీమ్స్ లో పనిచేసిన ఐ పి యస్ ఆఫీసర్ శిరీష రాఘవేంద్ర గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి గేటెడ్ కమ్యూనిటీల్లో ఇటువంటి ఆదర్శవంతమైన కార్యక్రమాలు జరపడం అభినందనీయమనీ, సావిత్రి బాయి స్ఫూర్తి ఎప్పటికీ మహిళల్లో ఉండాలని, అవసరమైన వారు ఎటువంటి భయం లేకుండా షి టీమ్స్ మరియు భరోసా సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ముఖ్య వక్తగా విచ్చేసిన సావిత్రి బాయి పూలే ట్రస్ట్ చైర్మన్ గూడూరు సీతా మహాలక్ష్మి గారు తాము ఆ మహినీయురాలి ఆశయాల సాధనకోసమే ఎంతోమంది ఆడపిల్లల చదువుకోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ఎల్.బి.నగర్ జిల్లా కోర్టు జడ్జి నిష్క పాత్రుడు గారు మరియు సోషల్ వర్కర్ ముకుంద మాల గారు ప్రత్యేక అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి వాసవి శ్రీ నిలయ మహిళలు అధిక సంఖ్యలో హాజరై సావిత్రీ బాయి కి ఘనమైన నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి బాయి పూలే జయంతిని రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించినందున ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఆహ్వానించి కార్యక్రమంలో సత్కరించడంజరిగింది. సావిత్రి బాయి పూలే జీవిత నేపథ్యంతో చిన్నారులు చేసిన ప్రదర్శన అందరినీ అలరించింది. మాభూమి మహిళా సభ్యులు శరణ్య,అలివేలు మంగ, వనజా సుమన్, భవాని, చంద్రకళ, సౌజన్య మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొని ప్రసంగించారు. మాభూమి సాహితీ సాంస్కృతిక చైతన్య వేదిక కమిటీ సమన్వయ కర్త గొర్రెపాటి నర్సింహ ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఉదయశంకర్, ఇంజమూరి రఘునందన్, యనాల నాగిరెడ్డి, విజయకుమార్, కేశవ రావు, ఎం వి ఎస్ మూర్తి, ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న అడ్డగూడూరు పోలీసులు

అడ్డగూడూరు/జనవరి 05( ప్రజా కలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం పరిధిలోని వలిగొండ – తొర్రూర్ జాతీయ రహదారి పై అడ్డగూడూరు పోలీసు బృందం డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు వాహన తనిఖీలు నిర్వహించారు. ఏ ఒక్కరిని వదలకుండా వాహనాలను డ్రైవర్లను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై డి.నాగరాజు ఆదేశాల మేరకు ఏఎస్ఐ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఏఎస్ఐ ఈశ్వరయ్య మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించడం వల్ల వాహన దారుడుకి అనుకోని సంఘటన సంభవిస్తే ప్రాణాలు రక్షించుకోవడానికి హెల్మెట్ కాపాడుతుందని వాహనదారుడు బయటికి వెళ్ళేటప్పుడు సరైన పత్రాలతో (లైసెన్స్,ఆర్ సి, ఆధార్ కార్డ్)తో పాటు వాహనానికి సంబంధించిన వివిధ పత్రాలు వాహనదారుడు రోడ్డుపైకి వెళ్లేటప్పుడు తన వద్ద ఉంచుకోవాలని అన్నారు. రోడ్డుపై వెళ్లే వాహనదారుడు క్షేమంగా గమ్యానికి చేరేలా చూడడమే మా బాధ్యతగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రజినీకాంత్,రాజు,విజయ్ ఉన్నారు.



# రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది రేవంత్ రెడ్డి

-హామీలు అమలయ్యేదాక వెంటపడతాం

-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు




హైదరాబాద్, జనవరి 5 (ప్రజాకలం ప్రతినిధి):

రైతులకుఇచ్చిన హామీలు అమలయ్యేదాక వెంటపడతామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు స్పష్టం చేశారు. రైతులకు రైతు భరోసా పెట్టుబడి సాయం ఎకరాకు రూ.15వేలు కాకుండా ఏడాదికి రూ.12వేలకు పరిమితం చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ద్రోహం చేసిందని కేటీఆర్ ఆదివారం మండిపడ్డారు. రైతులకు ఎకరాకు ఏడాదికి రూ.15వేలు, రైతు కూలీలకు మరో రూ.12వేలు అందజేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షునిగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

రైతు భరోసాపై కేబినెట్ నిర్ణయంపై కేటీఆర్ స్పందిస్తూ, పదేపదే విజ్ఞప్తి చేసినా ఒక్కరైతు కేంద్ర పథకాన్ని అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ అంటే మోసానికి, దగాకు పర్యాయపదమని, కుటుంబానికి భారమైన పనికిమాలిన బంధువుగా, రేవంత్ రెడ్డిని రైతు ద్రోహిగా పోలుస్తున్నారు. రైతులకు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలు బూటకమని ఆయన ఎత్తిచూపారు. పెట్టుబడి మద్దతుగా రూ. 15,000 ఇస్తానని హామీ ఇచ్చిన తర్వాత, అమలు సమయంలో కాంగ్రెస్ దానిని రూ.12,000కు తగ్గించింది. రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ఎలా బయట తిరుగుతారో చూస్తామన్న కేటీఆర్ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీయాలని సూచించారు. కాంగ్రెస్ మోసంపై రేపు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలుపుతామని కేటీఆర్ హెచ్చరించారు. రేపు, జిల్లా మండల కేంద్రాల్లో నిరసనలు తెలుపుతామని చెప్పారు. వంద రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని మోసం చేశారు. బాగాలేనిది రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కాదు.. కాంగ్రెస్ నేతల మానసిక స్థితి అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నాశనం చేసింది రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు.. రేవంత్ రెడ్డి మాత్రం రాబందుగా మిగిలిపోతారు.. కేటీఆర్ ఎద్దేవా

కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు 12 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమే అని విమర్శించారు. ఈ ద్రోహాన్ని తెలంగాణ రైతాంగం ఎప్పటికీ క్షమించదని పేర్కొన్నారు.

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. నమ్మి ఓటేసిన పాపానికి పచ్చి మోసానికి పాల్పడ్డ ఈ కాంగ్రెస్‌ను రైతన్నలు పాతరేస్తారని అన్నారు. కాంగ్రెస్ చేసిన దానికి మోసం అనే పదం చిన్నదైపోతది. దగా, నయవంచన పదాలు కూడా సరిపోవని విమర్శించారు. కాంగ్రెస్ రైతాంగానికి చేసిన ఈ ద్రోహం.. తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందని వ్యాఖ్యానించారు. కపట నాటకాలకు, నోరు తెరిస్తే అబద్ధాలకు, బూటకపు వాగ్దానాలకు కేరాఫ్ కాంగ్రెస్/రేవంత్ అని రైతాంగానికి అర్థమైపోయిందని అన్నారు. తెలంగాణ చరిత్రలో రేవంత్ రైతుద్రోహిగా మిగిలిపోతాడని చెప్పారు. డిక్లరేషన్ కాదు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చే గ్యారెంటీ అని రాహుల్ గాంధీ అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రైతు భరోసా 12 వేలకు కుదించి సంబరాలు చేయాలని కాంగ్రెస్ అంటోంది.. కానీ ఎందుకు సంబరాలు చేయాలి.. రైతన్నలకు 15000 ఇస్తామని చెప్పి కోతలు పెట్టినందుకా అని ప్రశ్నించారు.

ఎన్నికల్లో ఓట్ల కోసం మాయమాటలు చెప్పి మోసం చేసినం దుకు పాలాభిషేకాలు చేయాలా అని నిలదీశారు. కాంగ్రెస్ అబద్ధాలకు డిక్షనరీలో కొత్త పదాలు కనిపెట్టాలని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీ, రైతుబంధుకు కేసీఆర్ లక్ష కోట్లు ఖర్చు పెట్టారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు కానీ.. రేవంత్ రెడ్డి రాబందుగా మిగులుతారని విమర్శించారు. రాహుల్ గాంధీకి తెలంగాణకు వచ్చే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో డిసెంబర్ 3కు ముందు తీసుకుంటే 10 వేలు, తరువాత 15 వేలు రైతు భరోసా అన్న కాంగ్రెస్ నేతల మాటలు ఎక్కడ పోయాయని నిలదీశారు. గతంలో ఇచ్చిన పదివేలనే బిచ్చం అన్న రేవంత్.. మరి నువ్వు పెంచిన వెయ్యి రూపాయలు ఏంటి? ముష్టి వేస్తున్నావా అని మండిపడ్డారు. ఓడ దాటే దాక ఓడ మల్లన్న.. ఓడ దాటాక బోడి మల్లన్న.. ఇదే కాంగ్రెస్ తీరు అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ నుంచి రాహుల్ దాకా రైతులకు చెప్పిందేంటి? చేసిందేంటి అని ప్రశ్నించారు. ఇచ్చిన మాట తప్పడమే ఇందిరమ్మ రాజ్యమా అని నిలదీశారు. దీనికి రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి తీరని ద్రోహం చేసినందుకు తెలంగాణ ప్రజాక్షేత్రంలో రేరవంత్ రెడ్డి ముక్కు నేలకు రాయాలని అన్నారు. నమ్మించి నయవంచన చేసినందుకు రాహుల్ గాంధీ 70 లక్షల మంది రైతులకు క్షమాపణలు చెప్పాలన్నారు. మ్యానిఫెస్టోలో రైతులకిచ్చిన ప్రధాన హామీని నిలబెట్టుకోనందుకు ముఖ్యమంత్రి ముందుగా రాష్ట్ర రైతాంగం ముందు లెంపలేసుకోవాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకులు రైతుభరోసాపై మాట మార్చినందుకు ప్రజాక్షేత్రంలో ముక్కు నేలకు రాయాలన్నారు.

# సింగిల్ విండోలో అనుమతులిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి...




అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దివంగత నేత నందమూరి తారకరామారావు చేతులమీదుగా 30 ఏళ్ల కిందట ప్రారంభమైన ఈ సంస్థ 12వ ద్వైవార్షికోత్సవంలో పాల్గొనడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. "ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారి జనాభా 18కోట్ల మంది పైచిలుకు అని ఒక అంచనా. అయినా జాతీయ రాజకీయాలపై తెలుగు వాళ్లం ప్రభావం చూపలేకపోతున్నాం"అని రేవంత్ అన్నారు. గతంలో నీలం సంజీవరెడ్డి, పీవీ నర్సింహారావు, ఎన్టీ రామారావు జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారని, ఆ తర్వాత వెంకటస్వామి, జైపాల్‌రెడ్డి, వెంకయ్యనాయుడు ప్రభావం చూపించారని గుర్తు చేశారు. రెండు, మూడు తరాలకు మధ్య.. చంద్రబాబు, వైఎస్ఆర్ ప్రభావం చూపించినా.. ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లిందన్నారు. అయితే ఐటీ, ఫార్మా రంగాల్లో తెలుగువారు ఎందరో అత్యున్నత స్థాయిల్లో రాణిస్తున్నారని తెలిపారు. దేశంలో 35 శాతం ఔషధాలు (బల్క్ డ్రగ్స్) హైదరాబాద్‌లోని తెలుగువారి కంపెనీల నుంచి ఉత్పత్తి అవుతున్నాయని చెప్పడానికి సంతోషిస్తున్నానన్నారు. నాడు ప్రధాని రాజీవ్‌గాంధీ ఈ దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేసి, సాంకేతిక రంగంలో దూసుకెళ్లగలిగేందుకు అవసరమైన పునాదులు నిర్మించారని చెప్పారు. దానిని అప్పటి ఉమ్మడి ఏపీ సీఎం నారా చంద్రబాబు అందిపుచ్చుకుని సైబరాబాద్‌ను ప్రపంచంతోనే పోటీపడే విధంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. తర్వాత వైఎస్ దానిని మరింత ముందుకు తీసుకెళ్లారని వెల్లడించారు. "హైదరాబాద్ నగరాన్ని మహమ్మద్ కులీ కుతుబ్‌షా, సికింద్రాబాద్‌ను ఆంగ్లేయులు, నిజాం నవాబులు, సైబరాబాద్‌ను నారా చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిర్మిస్తే.. అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆనుకొని 30 వేల ఎకరాల్లో ఫోర్త్ సిటీ పేరుతో ఒక అత్యాధునిక మహానగరాన్ని నిర్మించడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. అంతర్జాతీయ స్థాయి నగరాలకు దీటుగా దీనిని రూపొందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం" అని రేవంత్ చెప్పారు. రాజకీయాల్లోకి వచ్చాకే విలువ తెలిసింది..

చిన్నతనం నుంచి ఉన్నత విద్య వరకు ఆంగ్ల మాధ్యమంలో చదివిన తనకు రాజకీయాల్లోకి వచ్చాకే తెలుగు విలువ తెలిసిందని ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని గుర్తించి.. ఇప్పుడు తన మనుమలకు తెలుగు నేర్పిస్తున్నట్లు తెలిపారు. మలేసియా ప్రతినిధుల నృత్య ప్రదర్శన, పద్యాల ఆలాపన ప్రేక్షకులను ఆకట్టుకుంది. కాగా, వ్యాఖ్యాతగా వ్యవహరించిన నటుడు బాలాదిత్య "తెలంగాణ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్..."అంటూ రేవంత్ సమక్షంలోనే తడబడ్డారు. హాలీవుడ్‌తో పోటీ పడుతున్న తెలుగు సినిమాతెలుగు సినిమా రంగం నేడు దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, హాలీవుడ్‌తో సైతం పోటీపడుతున్న సందర్భాలు చూస్తున్నామని సీఎం రేవంత్ ప్రశంసించారు. "రాజకీయాలు, ఆర్థిక, సామాజిక, సినీరంగాలలో రాణించడానికి ఏ భాషనైనా నేర్చుకోండి. కానీ, తోటి తెలుగువారితో మన మాతృభాషలోనే మాట్లాడండి. విదేశాల్లోని తెలుగు వారంతా తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు ఆలోచన చేయాలి. తెలంగాణ రైజింగ్ నినాదంతో రాబోయే 25 ఏళ్లకు తగిన ఒక అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో రాణిస్తున్న తెలుగువారంతా తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం కండి. పెట్టుబడులు పెట్టండి. అందుకు అవసరమైన అనుమతులన్నింటినీ సింగిల్ విండోలో ఇచ్చే బాధ్యత నాది" అని రేవంత్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను వీలైనంత వరకు తెలుగులో వెలువరించేందుకు ప్రయత్నిస్తామని ప్రకటించారు. అంతకుముందు ప్రపంచ తెలుగు సమాఖ్య ప్రధాన కార్యదర్శి నార్నే విజయలక్ష్మి మాట్లాడుతూ... ఈ కాలానికి తగినట్టుగా పెద్ద బాలశిక్షను సవరించి, ప్రాథమిక స్థాయి విద్యాబోధనలో భాగం చేయాలని సీఎంను కోరగా.. తప్పకుండా విద్యా కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని రేవంత్ తెలిపారు. ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు నిర్వహించిన ఇందిరాదత్‌ను ప్రశంసించారు.



## చదువక్కటే సమాజాని

# మార్చే ఆయుధం

### ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాసం పరీక్ష

**ఉరవకొండ జనవరి 5 (ప్రజాకలం ప్రతినిధి):**

ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాసం పరీక్ష ఆదివారం ఉరవకొండ పట్టణంలో నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక ఎస్.కె ఉన్నత పాఠశాల పట్టణంలో గల అన్ని ప్రవేట్ గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజ్ఞ వికాసం పరీక్ష పత్రాలను ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ఆడిటింగ్ నెంబర్ రాజశేఖర్, యూటీఎఫ్ ఉరుకొండ మండల అధ్యక్షుడు ఉమాపతి, ఉరవకొండ ట్రెజనల్ బండయ్య, ఇస్లాం భాష మాట్లాడుతూ నేటి విద్యార్థులు పరీక్షలు అంటేనే భయాందోళనకు గురవుతూ, చదువును మధ్యలోనే నిలిపివేసే పరిస్థితులు కనిపిస్తున్నాయని, ఇటువంటి నేపథ్యంలో విద్యార్థులకు కావలసింది, నైపుణ్యత శిక్షణలని అన్నారు. చదువకటే సమాజాన్ని మార్చగలదని, ఆ చదువుని ప్రతి విద్యార్థి ప్రేమించి ఆస్వాదించాలని అన్నారు. అనంతరం మాట్లాడుతూ పదోవ తరగతి చదువుతున్న విద్యార్ధిని విద్యార్దులకు రాబోయే పబ్లిక్ పరీక్షలకు ఈ ప్రజ్ఞ వికాస పరీక్ష దోహదపడుతుందని, ప్రపంచీకరణ విధానాలకు లోబడకుండా భవిష్యత్తు లక్ష్యసాధనకై కృషి చేయాలని, విద్యకు దూరంగా ఉన్న విద్యార్థులకు విద్యను అందించేటట్లుగా విద్యార్థుల యొక్క ఆలోచన మెరుగుపడాలని విద్యార్థులను కోరారు. అనంతరం యుటిఎఫ్ వజ్రకరూర్ సీనియర్ నాయకులు వేణు అధ్యక్షుల, మాట్లాడుతూ పరీక్షల్లో ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఏక దృష్టితో మంచి ఉతీర్ణత సాధించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని, నేటి మారుతున్న విద్యారంగంతో విద్యార్థుల దృష్టిని మళ్లించే ప్రయత్నాలు పాలక ప్రభుత్వాలు చేపడుతున్నాయని అటువంటి భ్రమలకు లోబడకుండా, శాస్త్రీయ విద్యతో మెలగాలని అన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్ధు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థుల, విద్యారంగ సమస్యలతో పాటు విద్యార్థుల నైపుణ్యతను పెంచి, భవిష్యత్తు ఉన్నత చదువులకు ప్రోత్సహించేటట్లుగా వికాసం పరీక్షలు నిర్వహిస్తుందని, స్వాతంత్ర ఉద్యమ నాయకుల జీవిత చరిత్రలను ఆదర్శంగా చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు సోము, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు నందు,హరుణ్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## రివర్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

వలిగొండ జనవరి 5 ప్రజాకలం:మండల పరిధిలోని నాగారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆదివారం రివర్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్థానిక యువజన సంఘాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.అనంతరం



బర్ల వెంకన్న,రేఖ ధనంజయ, రక్తదానం చేసిన వారికి జ్యూస్,పండ్లు అందించారు.ఈ కార్యక్రమంలో ఎండి సలీం, రక్తదాన దాతలు బుంగ ప్రవీణ్,ఎల్లంకి స్వామి, నందిపాటి బాబు,బొడిగ చంద్రశేఖర్,పాలేరుల మహేష్, తుర్కపల్లి వేణు,ఎర్ర వినయ్, యశ్వంత్,వంగాల వెంకన్న, వంగాల సహదేవతో పాటు మొత్తం 35 మంది గ్రామ యువకులు రక్తదానం చేశారు.



## సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలి

వలిగొండ జనవరి 5 ప్రజా కలం:మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలోని ఈ నెల 12 తేదీ నుండి 15 తేది వరకు జరిగే సంక్రాంతి సంబరాల్లో భాగంగా గ్రామస్థాయి క్రీడల పోటీలను విజయవంతం చేయాలని,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చేగురి మల్లేష్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలోని సంక్రాంతి సంబరాల పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలతో పాటు గ్రామస్థాయి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ,మహిళలకు ముగ్గుల పోటీ,కుర్చీలాట, యువతకు క్రికెట్,వాలీబాల్, పతంగుల పోటీలు నిర్వహించి వారిలో నైపుణ్యాన్ని వెలికి తీస్తున్నట్లు తెలిపారు.నాలుగు రోజుల్లో నిర్వహించే క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు తన వంతు సాయంగా బహుమతులను అందజేయున్నట్లు తెలిపారు. ఈ క్రీడల్లో పార్టీలకతీతంగా గ్రామస్తులు,యువత,అధిక సంఖ్యలో పాల్గొని,ఈ క్రీడా పోటీలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో చేగురి మల్లేషన్న యువసేన టీం సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎల్ఓసీ చెక్కు అందజేత

వలిగొండ జనవరి 5 ప్రజాకలం:మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దేవరపల్లి ధనమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో



బాధపడుతుండడంతో ఆమెకు వైద్య చికిత్స సహాయం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 5 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ధనమ్మ కుటుంబ సభ్యులకు హైదారాబాద్ లోని తన నివాసంలో ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి భూపాల్ రెడ్డి,అప్పిడి లక్ష్మారెడ్డిలు,తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులను ప్రయోజకులుగా

# తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

**-బీబీనగర్ ఎస్సీ,బీసీ,హాస్టళ్లను సందర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**





భువనగిరి / బీబీనగర్ జనవరి 5 ప్రజాకలం:

బీబీనగర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఎస్సీ,బీసీ,గురుకుల బాలికల హాస్టళ్లను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డిలు సందర్శించారు.ఆదివారం మధ్యాహ్నం ఆయన హైదరాబాదు నుంచి వరంగల్ వెళుతూ మార్గమధ్యంలో బీబీనగర్ లోని ఎస్సీ,బిసి బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం విధ్యార్థినులతో కలిసి బోజనం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచింద న్నారు.విద్యార్థులకు అందుతున్న మెనూ,కాస్మోటిక్ ఛార్జీల వివరాలను విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు.డైట్ చార్జీలు పెంచక ముందు,పెంచిన తర్వాత మెనూలో వచ్చిన మార్పులు..నాణ్యత పాటిస్తున్నారా లేదా,శుభ్రత ఎలా ఉంది అన్ని విశేషాలు అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వాత స్టోర్ రూమ్,తరగతి గదులను స్వయంగా తిరిగి పరిశీలించారు.విద్యార్థినీలకు అందుతున్న వైద్య సహాయం.. వారి ఆరోగ్య వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు పరిశీలించారు.బోధన,బోధ నేతర సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి మీడియాతో మాట్లాడుతూ సంక్షేమ వసతిగృహాల్లో చదువుకుంటున్న విద్యార్థుల డైట్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందితేనే వారు శారీరకంగా మానసికంగా బలంగా ఎదుగుతారని..ఎదిగే సమయంలో కావలసిన పోషకాలు అందిస్తేనే మెదడు చురుకుగా పనిచేసి టీచర్లు బోధించే పాటాలను పూర్తిస్థాయిలో అర్థం చేసుకుంటారని వివరించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచినట్టు తెలిపారు.పెంచిన చార్జీల మేరకు హాస్టల్లో మెనూ అందిస్తున్నారా లేదా అనే విషయాలను నెలలో ఒకసారి హాస్టల్లో పర్యటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు యావత్ క్యాబినెట్ నిర్ణయించింది.అందులో భాగంగా తాను ఆదివారం బీబీనగర్ హాస్టల్ ను సందర్శించినట్లు తెలిపారు. క్యాబినెట్ సహచరులు మొదలు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తరచూ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను సందర్శించి అందుతున్న సౌకర్యాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తారని తెలిపారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్...!

**ముగ్గురు అదుపులో ఇద్దరు పరరిలో..!**

**రూ.29070 నగదు..3 మొబైల్స్..5ద్విచక్రవాహనాలు స్వాధీనం...!!**

**వివరాలు వెల్లడించిన నవాబుపేట ఎస్సై కె.అరుణ్ కుమార్...!**



వికారాబాద్ జనవరి 05(ప్రజాకలం ప్రతినిధి )

గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసిన సంఘటన నవాబ్ పేట్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది.నవాబ్ పేట్ ఎస్ఐ కె.అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసినీయ సమాచారం మేరకు వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏక్ మామిడి గ్రామ పరిసర ప్రాంతం బంగారు మైసమ్మ దెగ్గర పేకాట ఆడుతున్నారనే సమాచారంతో ఎస్సై కే.అరుణ్ కుమార్,సిబ్బంది దాడులు చేసి పేకాట ఆడుతున్న 3 మంది అదుపులోకి తీసుకోగా ఇద్దరు పారిపోయారని అన్నారు.వారి వద్ద నుండి రూ.29070 నగదు,3 సెల్ ఫోన్స్,5 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని చెప్పారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## హనుమకొండ చౌరస్తాలో సెంట్రల్ ఫుట్ వేర్ ప్రారంభం..



హనుమకొండ జనవరి 5 ప్రజా కలం ప్రతి నిధి

హనుమకొండ పట్టణ ప్రజలకు శుభవార్త గత 20 సంవత్సరాలుగా మా సంస్థలను ఆదరించి మమ్మల్ని దిగ్విజయంగా అభివృద్ధి పరిచిన మా ప్రియ కస్టమర్లకు నూతన సంవత్సర సందర్భంగా మరో షోరూమ్ మీకు ఆదివారం హనుమకొండ చౌరస్తా లో ప్రారంభించడం జరిగింది.

ముఖ్య అతిథులుగా వెనిశెట్టి అశోక్ కుమార్ విచ్చేసి ప్రారంభించడం జరిగింది. ఫుట్వేర్ రంగంలో గత 20 సంవత్సరాలు అనుభవం కలిగిన తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్,కర్ణాటక హోలీవుడ్ సెంట్రల్ ఫుట్వేర్ బ్రాండ్ల పేరుతో 35 పైగా మల్టీ బ్రాండెడ్ షోరూమ్ లు కలిగిన మన సెంట్రల్ ఫుట్వేర్ ఇప్పుడు మన హనుమకొండ చౌరస్తాలో ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.సెంట్రల్ ఫుట్ వేర్ ప్రోపరేటర్ లింగమూర్తి మాట్లాడుతూ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రియ కస్టమర్లకు ఈ నెల ఐదు నుండి ఏడు వరకు 10 శాతం డిస్కొంట్తో ఇవ్వడం జరుగుతుందని అందరికీ అందుబాటు ధరలో లేటెస్ట్ మోడల్స్ ఉన్నాయని అన్ని రకాల చెప్పులు శాండిల్స్ షూస్ వివిధ వెరైటీలు లభించును కావున హనుమకొండ పట్టణ పరిసప్రాంత ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోగలరని కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మహేందర్,భరత్, శేష్,గోపాల్,బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ

అడ్డగూడూర్/జనవరి 05(ప్రజాకలం ప్రతినిధి)

చట్ట సభలలో బీసీ లకు 50% రిజర్వేషన్లు కల్పించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ సాధన సమితి సబ్- కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆదివారం నాడు స్థానిక నాయకులతో కలిసి అడ్డగూడూరు మండల కేంద్రంలో శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య 77 సం.. దాటినా బీసీలు ఇంకా పేదరికం, ఆకలి, నిరుద్యోగం, నయవంచన, దోపిడీకి గురవుతున్నారని..ఇంకా 27 కులాలు సంచారజాతులుగా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న స్థానిక, మున్సిపల్ లో జనరల్ స్థానాలలో బీసీలు పోటీ చేసి తమ సత్తా చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప, జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య మండల ఇంచార్జి పూజారి సైదులు బాలెంల మల్లయ్య, పనికేర సత్యనారాయణ, తుప్పతి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

అడ్డగూడూరు/ జనవరి 05(ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని డి.రేపాక గ్రామంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తిని మరియు ఒక ట్రాక్టరు ను పట్టుకున్న పోలీసులు వివరాల్లోకి వెళితే డి రేపాక గ్రామానికి చెందిన రవిరాజు తండ్రి సోమరాజు అనే వ్యక్తి అడ్డగూడూరు మండల పరిధిలో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తన యొక్క ట్రాక్టర్ నెంబర్ TS 30ఈ 4069



సోనాలిక ట్రాక్టర్ ట్రాలీ నెంబర్ టీఎస్ 30జి 6915 గల ట్రాక్టర్ నందు మూసి వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా సమాచారం మేరకు అక్కడికి వెళ్లి వ్యక్తిని వారి ట్రాక్టర్స్ ను పట్టుబడి చేసి అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేసి ట్రాక్టర్స్ ను సీజ్ చేయడం జరిగిందని ఎస్.ఐ నాగరాజు తెలిపారు.

## శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడిగా ఆకుల గణేష్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక

**-అధ్యక్షుడు ఆకుల గణేష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ పట్టణ స్థాయిలో యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా**



యాదగిరిగుట్ట, జనవరి 5 ( ప్రజా కలం ప్రతినిధి)

యాదగిరి పల్లి యాదవ సంఘం అధ్యక్షుడు ఆకుల గణేష్ యాదవ్,గౌరవ అధ్యక్షుడు పసుల వెంకటయ్య,ఆకుల బాల నరసింహ,పసుల బాలయ్య, ఉపాధ్యక్షులు యమడాల వెంకటేష్,ఆకుల శ్రీశైలంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఆదివారం రోజు యాదగిరిగుట్ట పట్టణ మండల కేంద్రంలోని యాదగిరి పల్లి లో యాదవ సంఘం భవనంలో జరిగిన యాదవ సంఘం విస్తృత స్థాయి సమావేశంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఆకుల గణేష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ పట్టణ స్థాయిలోయాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఎన్నికైన వారిలో గౌరవ సలహాదారులు యముడాల బాలరాజ్,మెడబోయిన కాటంరాజు,దాసరి ఐలయ్య,ప్రధాన కార్యదర్శి వల్లాల ఆంజనేయులు, కోశాధికారి రసాల సత్తయ్య,సమాచార కార్యదర్శి గుంటి భాను ప్రసాద్,కార్యవర్గం సభ్యులు దాసరి గురువయ్య,నక్కల బాలయ్య,ఆవుల బాలయ్య,రసాల కొమరయ్య,ఆకుల మధు,ఎర్రబోయిన భరత్,తదితరులు పాల్గొన్నారు,

## సూర్య వెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎటపాక సిఐ యం కన్నప్ప రాజు, ఎస్ఐ జి అప్పలరాజు, గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక జనవరి 05: :

సూర్య వెలుగు క్యాలెండర్ ను ఎటపాక సీఐ యం కన్నప్ప రాజు,ఎటపాక ఎస్సై జి అప్పలరాజు,గుండాల యం పి టి సి గొంగడి వెంకటరామిరెడ్డి లు ఆదివారం నాడు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా ప్రజలకు, అధికారులకు, రాజకీయ నాయకులకు వారధి గా ఉంటుందని, మీడియా రంగంతోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని వారు అన్నారు.సూర్య వెలుగు దినపత్రిక ప్రజలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు వారధిగా ఉంటూ , అందరి మన్ననలు పొందుతూ దినదినాభివృద్ధి చెందాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎటపాక ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఏసుపాక రాంబాబు (సూర్య దినపత్రిక )ఎటపాక ప్రెస్ క్లబ్ కోశాధికారి వసంతాల రమేష్, ( జన స్పందన దినపత్రిక ), చల్ల శ్రీనివాస్ (సూర్య వెలుగు దినపత్రిక)శేఖర్ రెడ్డి ( తేజ టీవీ) గోలి శీను( టైమ్స్ దినపత్రిక ) తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఎస్ఎస్ నిట్ వరంగల్ చేపట్టిన విజయవంతమైన గ్రామ సందర్శన కార్యక్రమం.

జనవరి 05, ప్రజాకలం ప్రతినిధి. ( వరంగల్/ పర్వతగిరి)

నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్.ఎస్.ఎస్) యూనిట్, నిట్ వరంగల్, గ్రామీణ సమాజాల అభ్యున్నతి కోసం, సామాజిక బాధ్యతను పెంచేందుకు రూపొందించిన ఒక సామాజిక సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో యాభై నాలుగు మంది విద్యార్థులు, ఆచార్యులు రాములు, శ్యాం పాల్గొన్నారు. ఎన్.ఎస్.ఎస్ జనరల్ సెక్రటరీలు అభినవ్, దివ్య, మానస పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమం విద్య, ఆరోగ్యం, అవగాహన పెంపొందించే కార్యకలాపాలను చేపట్టి సమాజంలో అనేక కీలక సవాళ్లను ఎదుర్కోవడంపై దృష్టి పెట్టింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏ. జనార్ధన్ హాజరై తన ప్రేరణాత్మక మాటలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం




గ్రామంలో ఒక ర్యాలీ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్యమైన అంశాలు, ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాలు అవకాశాల గురించి అవగాహన పెంచే ఒక సదస్సు నిర్వహించడం. నలుగురు వైద్య బృందంతో ఒక వైద్య శిబిరం ఏర్పాటు చేసి, గ్రామస్తులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు వారిచే సహాయం అందించారు. ఇక, బాలికల విద్య శక్తివంతమైన అభ్యాసం మీద ఒక ప్రత్యేక శిక్షణ ఇవ్వబడింది,

గ్రామంలో అభివృద్ధి తేవడంలో నూతన మార్పును ప్రేరేపించింది. వాలంటీర్లు స్థానిక ఆర్డిఎఫ్ వనితా అచ్చుత పాయి విద్యాలయ జూనియర్ కళాశాల సందర్శించి విద్యార్థులతో సంభాషించి జేఈఈ ప్రిపరేషన్ గైడెన్స్ అందించారు. ఆదివారం జరిగిన కార్యక్రమం యొక్క ఫలితాలు, ప్రభావం గురించి సారాంశాన్ని ఇచ్చే ఒక చర్చ నిర్వహించడం జరిగింది.

వాలంటీర్లు, గ్రామస్థుల ప్రతిపాదనలు ఉత్సాహం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిలిపాయి. ఈ కార్యక్రమం ద్వారా ఎన్ఎస్ఎస్ నీట్ వరంగల్ సామూహిక చర్య, సామాజిక మూలధన, స్వావలంబన యొక్క ప్రాధాన్యతను బలపరిచింది.



## ఆర్థిక సాయం కోసం ఎదురుచూపు.

### అండగా జేడి ఫౌండేషన్ ఉంటుందని హామీ.

( వరంగల్/ పర్వతగిరి ) జనవరి 05, ప్రజాకలం ప్రతినిధి.

పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన బుర్కి అశోక్ (30) 2013 సంవత్సరంలో ఆనారోగ్యంతో కుడికాలికి పుండు అవడంతో ఎన్ని హాస్పిటల్లో తిరిగినా ఫలితం లేక మోకాలు కింది వరకు కాలును తీసివేశారు అప్పటి నుండి ఇంటికే పరిమీతమైన అశోక్ ను తల్లితండ్రులు పోషిస్తున్నారు.ప్రస్తుతం వారి తల్లిదండ్రులు సోమయ్య-సోమమ్మ వృద్ధాప్యంలో ఉండటంతో పోషణ భారం అవుతుందని స్థానిక పరిచయస్తుల ద్వారా మాజీ సిబిఐ డైరెక్టర్ ఐపియస్ అధికారి జేడి లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకువెళ్ళగా జేడీ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ కవిత రెడ్డి దృష్టికి ఉమ్మడి వరంగల్ జిల్లా జేడీ ఫౌండేషన్ కన్వీనర్ గుడెల్లి శివకుమార్ తిసుకొని వెళ్ళగా వారితో పాటు తదితరులు కల్లెడ గ్రామంలోని అశోక్ నివాసానికి వచ్చి ఆర్థిక పరిస్థితులపై ఆరా తీశారు. అశోక్ కిరాణా షాపు లేదా చేప్పుల షాపు కాని ఏర్పాటు చేపించి జీవనభృతి కోరకు సహకరించాలని కోరగా తప్పకుండా జేడీ ఫౌండేషన్ సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రేస్ క్లబ్ మండల అధ్యక్షులు నాగరాజు, నాగుల రాజు, గూడ నరేందర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హెూరాహెూరీగా ప్రారంభమైన ట్రై సిటీస్ డాక్టర్ల క్రికెట్ పోటీలు..

హనుమకొండ జనవరి 5 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ ఆర్ట్స్ సైన్స్ కళాశాల మైదానంలో ట్రై సిటిస్ డాక్టర్ల క్రికెట్ పోటీలు నిర్వహించారు.డాక్టర్ అమర్నాథ్ మాట్లాడుతూ సీజన్ 5 క్రికెట్ పోటీలు ట్రైసిటీస్ కి సంబంధించిన




32 హాస్పిటల్స్ ఈ పోటీలలో పాల్గొన్నాయని పోటీలు నేటి నుంచి 21 రోజులపాటు కొనసాగుతాయని తెలిపారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ప్రతి సంవత్సరం క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.గత ఏడాది కంటే ఈసారి ఉత్సాహవంతంగా పోటీలు కొనసాగుతున్నాయని పోటీలలో గెలుపొందిన వారికి చివరి రోజు జనవరి 26 న బహుమతులు అందిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు కూరపాటి రమేష్,కొత్తగట్టు శ్రీనివాస్,పసునూటి అభిలాష్,సురేష్,జూనియర్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన వరంగల్ కలెక్టర్ సత్య శారద

హనుమకొండ జనవరి 5 ప్రజా కలం ప్రతినిధి

ఖిలా వరంగల్ మండలంలోని జక్కలొద్ది తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా వరంగల్ కలెక్టర్ సత్య శారద తనిఖీ చేశారు.ఈ తనిఖీలో జూనియర్



కళాశాల నిర్వహణ పరిస్థితుల,విద్యా విధానం పై విద్యార్థులను అడిగి తెలుసున్నారు.కళాశాల ప్రాంగణం క్లాస్ రూమ్ లు శుభ్రంగా ఉంచుకునేల యాజమాన్యాన్ని ఆదేశించారు. హాస్టల్ వంటశాల పరిశీలించి ఈ రోజు పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులకు అవసరమైన నోట్ బుక్స్ తో పాటు పరీక్షా కిట్స్ ను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు..అందుకు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మండల నాయకుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.

జనవరి 05, ప్రజాకలం ప్రతినిధి. ( వరంగల్/ పర్వతగిరి)

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కొమ్ము రమేష్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తతెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్, రావూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆబర్ల రవి, వర్ధన్నపేట నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ విజేందర్, బొట్ల వీరన్న, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 6గ్యారంటీల పేరుతో మోసం.



### -ఎన్నికల సమయంలో రైతు బంధు రూ.15 వేలు, 12 వేలకు తగ్గింపు.
### -బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు.

( వరంగల్/ పర్వతగిరి ) జనవరి 05, ప్రజాకలం ప్రతినిధి.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతులకు రైతుబంధు అందించని దుస్థితిలో కాంగ్రెస్ ఉన్నదని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ మాయ మాటలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టే దిశగా వెళుతుంది తప్ప ప్రజలకు మేలు చేసే పనులు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రైతులకు రైతుబంధు ఎకరాకు రూ.15000 ఇస్తామని చెప్పి సంవత్సరం గడిచిన రైతు బంధు ఇవ్వలేదని, రైతులు పంట సాయం కోసం ఎదురుచూసి నిరాశే మిగిలిందన్నారు. ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం రైతు బంధు రూ.15000 ఇవ్వాలని, రూ.12000 ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరైనది కాదన్నారు. రైతు బందుకు కాంగ్రెస్ ఒక సంవత్సరం ఏగ్గొట్టిందని దానిని కలిపి రైతుల ఖాతాలో జమ చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక డిమాండ్ చేస్తా ఉన్నది. మిగిలిన రైతులకు రావల్సిన రు.2 లక్షల రుణమాఫీ ఇంక తేల్చకుండనే ప్రభుత్వం ఉందని మండిపడ్డారు.15000 వేల రైతుబంధును వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తామని నేడు పర్వతగిరి అంబేద్కర్ చౌరస్తాలో రైతుల పక్షాన ధర్నా మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు తెలిపారు.



## నిర్లక్ష్యపు నిడలో విద్యుత్ శాఖ అధికారులు

జనవరి 05, ప్రజాకలం ప్రతినిధి. ( వరంగల్/ పర్వతగిరి)


పర్వతగిరి మండలంలోని రావురు గ్రామానికి చెందిన బండి సతీష్ ఇంటి పైన గ్రామానికి వెళ్లే విద్యుత్ లైన్ ఉండటంతో ఎన్నోసార్లు మొరపెట్టుకున్న పట్టించుకున్న నాథుడే లేడని వాపోతున్నారు. చిన్న పిల్లలు, మహిళలు స్లాప్ పైయికి ఎక్కుతారని అనుకోకుండా జరగరానికది జరిగితే బాధ్యులు ఎవరని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి ఇంటి పై ఉన్న విద్యుత్ వైర్లను తీసివేసి నూతన లైన్లు నిర్మించి ప్రమాదాల బారిన పడకుండా కాపాడని కోరుతున్నారు.

## చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు..
### -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

హనుమకొండ జనవరి 5 ప్రజా కలం ప్రతినిధి

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైన ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాలు విక్రయించిన వినియోగిమచిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో యువతి,యువకులు గాలిపటాలను ఎగరవేయడానికి సిద్దమవుతున్న వేళ గాలి పటాల విక్రయదారులు చైనా మాంజాను విక్రయించడం జరుగుతొంది నైలాన్,సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు ప్రమాదకరం కావడంతో పాటు పర్యవరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ చైనా మాంజా విక్రయాలు,వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా టాస్క్ఫోర్స్,స్థానిక పోలీసుల అధ్వర్యంలో నిర్వహించిన తనీఖీల్లో సూమారు 2లక్షల 62వేల రూపాయల విలువైన చైనా మాంజాను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని అలాగే కమిషనరేట్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో చైనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకొవడం జరుగుతొందని ప్రధానంగా ప్రజలు చైనా మాంజా వినియోగం పట్ల దూరంగా వుంటూ ఎవరికి హాని కలగని సాధారణ దారంలో గాలిపటాలను ఎగురవేసుకోవాలని అలాగే ఎవరైన చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 నంబర్కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.





## మృతుల కుటుంబాలకు బొంపెల్లి దేవేందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ పరామర్శ.

జనవరి 05, ప్రజాకలం ప్రతినిధి. ( వరంగల్/ పర్వతగిరి)

పర్వతగిరి మండల పరిధిలోని ఏనుగల్ గ్రామంలో మాసాని దిలీప్ మరణించగా ఆదివారం వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బొంపెల్లి దేవేందర్ రావు, జాటోత్ శ్రీనివాస్ నాయక్. మరణించినా వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొరి కుమార్, మాసాని యాకూబ్, దండేపల్లి సైదులు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దబ్బెట నరసయ్య, మహంకాళి శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు మాసాని సువార్త, మాసాని భాస్కర్, ఉడతల కృష్ణ, నరుకుడు రవి ఎస్సీ సెల్ కన్వీనర్, లావుడ్య లచ్చు నాయక్, నరేడ్ల సంతోష్, కొమ్ము రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం

మెట్ పల్లి :(కోరుట్ల) ప్రతినిధి జనవరి 05(ప్రజా కలం) కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ కు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన సందర్భంగా అవార్డు గ్రహీత ప్రాణదాత కటుకం గణేష్ కు కోరుట్లకు చెందిన అడ్లగట్ల గంగాధర్



చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోరుట్ల ప్రాంతంలో ఒకప్పుడు రక్తం దొరకగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 17 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదాన ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న కటుకం గణేష్ ధన్యజీవని వారు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి ఇంకా మెరుగైన సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్, ఫంక్షన్ హాల్ యజమాని కటుకం జగదీశ్వర్, అబాకస్ శిక్షకులు అడ్లగట్ల గంగాధర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటి నియామకం

రుద్రంగి, జనవరి 05, (ప్రజాకలం ప్రతినిధి)

ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎనుగందుల బిక్షపతి ఆధ్వర్యంలో ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటిని నియమించారు. అధ్యక్షుడిగా దయ్యాల నారాయణ, ప్రధాన కార్యదర్శిగా సిద్దేపెల్లి మురళి, ఉపాధ్యక్షులుగా తర్రె లింగం, సింగారపు గంగరాజం, గసగంటి కొండయ్య, కార్యదర్శులుగా గంగారం గుడిసె ప్రవీణ్, తర్రే మునిందర్, సంయుక్త కార్యదర్శులుగా దయ్యాల కమలాకర్, చిట్టిపాక మల్లయ్య, తర్రె నరేందర్, సిద్ధపెల్లి గంగాధర్, గౌరవ అధ్యక్షులుగా అద్లూరు పరిశయ్య, దయ్యాల పెద్దులు, దర్శనం గంగాధర్, సలహాదారులుగా తర్రే మనోహర్, మల్యాల లింగయ్య, దయ్యాల ప్రసాద్, రోమాల అశోకు తదితరులను నియమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాదిగ హాజరై మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఆగస్టు 1న ఇచ్చిన తీర్పును ఎస్సీ షెడ్యూల్ కులాల వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెడుతన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి అసెంబ్లీలో ప్రవేశపెట్టి అమలు చేయాలని



వినిపిస్తూ ఒకవేళ ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే వేల గొంతులు లక్షలాది డబ్బులతో మహా ప్రదర్శనలో మాదిగల సత్తా చూపిస్తామని హెచ్చరించారు.

## ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్లకు నోటిఫికేషన్

గొల్లపెల్లి జనవరి 05 ప్రజాకలం ప్రతినిధి

మండల కేంద్రంలోనీ ఆదర్శ పాఠశాలలో 6,7,8,9,10 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకోసం ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సుంకరి రవి ఒక ప్రకటనలో తెలిపారు. 06/01/2025 నుండి28/02/2025 వరకు ఆన్ లైన్ దరఖాస్తు స్వీకరిస్తున్నట్టు ఎస్సీ,ఎస్టి,బీసీ, పి.ఎచ్.సి, ఇ.డబ్లు.ఎస్ విద్యార్థులు 125 రూపాయలు ఓ సి విద్యార్థులు 200 రూపాయల ఫీజు చెల్లించాలని తెలిపారు 03/04/2025 నుండి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకుని 13/04/2025 రోజున ఉదయం 6 వ తరగతి విద్యార్థులకు 10 గంటల నుండి 12 గంటల వరకు 7,8,9,10 తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు వివరాలకోసం ఆన్ లైన్ లో http://telanganams.cgg.gov.in వెబ్ సైట్లలో చూడవచ్చు పూర్తి వివరాల కోసం 9550590300 ఫోన్లో సంప్రదించవచ్చు అన్నారు

## భాదిత కుటుంబాలకు వేముల ప్రశాంత్ రెడ్డి పరమార్శ

రుద్రంగి, జనవరి 05, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం అడ్డబోరు తండా గ్రామానికి చెందిన



లావుడ్య నారయణ, లావుడ్య గెనిబాయ్, బడితండా గ్రామానికి చెందిన గుగులోత్ గోవింద్, సర్పంచ్ తండా గ్రామానికి చెందిన గుగులోత్ రాంసింగ్ లు అనారోగ్యంతో మరణించగా ఆదివారం బాల్కొండ నియోజకవర్గ ఎంఎల్ఏ వేముల ప్రశాంత్ రెడ్డి మృతుల కుటుంబ సభ్యులను పరమార్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ప్రశాంత్ రెడ్డి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి, మాజీ వైస్ ఎంపిపి పిసరి భూమయ్య, గ్రామశాఖ కార్యదర్శి నాయిని రాజేశం తదితరులు ఉన్నారు.

## బుక్క అయ్యవార్ల కార్యవర్గం ఏకగ్రీవం

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 05 (ప్రజా కలం) పట్టణంలోని బుక్క అయ్యవార్లు సంక్షేమ సంఘం మెట్ పల్లి పాత తాలూకా కార్యవర్గంను ఆదివారం నాడు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా మెట్ పల్లి కి చెందిన అల్లాడి ప్రభాకర్ అధ్యక్షులుగా అల్లాడి వెంకటేశ్వర్ ఉపాధ్యక్షులుగా అల్లాడి భుజేందర్, కోశాధికారిగా బద్రి మధుపాల్, కార్యదర్శిగా బద్రి వేణుగోపాల్ లను సహాయ కార్యదర్శిగా ప్రభురాజ్, లక్ష్మీనర్సయ్య ఎన్నుకున్నారు.

## ఏమ్మెల్సీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సుజిత్ రావు

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 05 (ప్రజా కలం): పట్టభద్రుల ఏమ్మెల్సీ,మాజీ మంత్రి జీవన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపారు.



వారితో పాటు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నా రెడ్డి, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట గిరి, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేశ్, నియోజకవర్గ ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,యండి జఫర్,బైండ్ల శ్రీకాంత్,అశోక్,రంజిత్,అన్వర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిలో గంజాయి పట్టుకొని నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన పోలీసులు

### -జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యంలో

### -మల్యాల సీఐ నీలం రవి పర్యవేక్షణలో

ఎండపల్లి, పెగడపల్లి జనవరి 05 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మండల పరిధిలో 25,000/- వేల రూపాయల విలువగల కిలో గంజాయి పట్టివేత నలుగురు వ్యక్తులను ఆధీనంలోకి తీసుకొని వారి వద్ద నుండి కిలో గంజాయి, 3 సెల్ ఫోన్లు మరియు 2 ద్విచక్ర వాహనాల సీజ్ జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు డిఎస్ పి రఘు చందర్ ఆధ్వర్యంలో మల్యాల సీఐ నీలం రవి పర్య వేక్షణలో పెగడపల్లి ఎస్సై చుంచు రవి కిరణ్ మరియు పోలీస్ సిబ్బంది విశ్వసనీయ సమాచారం మేరకు నార్సింహుని పేట గ్రామ శివారులోని నిర్మానుష్య ప్రదేశంలో నలుగురు వ్యక్తులు ఇందులో పెగడపల్లికి చెందిన వ్యక్తులు ముగ్గురు కాగా ఒకరు కొత్తపెల్లి కరీంనగర్ కి చెందినవారు ఒకరు వారి వద్ద నిషేధించబడిన గంజాయి ఉన్నదనీ సమాచారం మేరకు రెక్కీ నిర్వహించి పక్కా సమాచారంతో రెడ్ హ్యాండెడ్ గా వారి వద్ద నుండి కిలో గంజాయి స్వాధీనం చేసుకొని వారి వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు మరియు రెండు ద్విచక్ర వాహనాలను పంచనామ నిర్వహించి సీజ్ చేసి పెగడపల్లి పోలీసులు ఆ నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పెగడపల్లి ఎస్సై చుంచు రవి కిరణ్ తెలిపారు.





## మున్నూరు కాపు వధూవరుల పరిచయ వేదిక సక్సెస్

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 05(ప్రజా కలం) మున్నూరు కాపు వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమం ఎస్ ఆర్ ఎస్ పి గార్డెన్లో జరిగింది. నిజామాబాద్ శ్రీ సంతోష్ మాత మ్యారేజ్ లింక్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్నూరు కాపు నాయకులు జెట్టి లింగం పాల్గొని మాట్లాడుతూ మెట్ పల్లిలో వధూవరుల పరిచయ వేదిక ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి కార్యక్రమాల్లో ఎక్కడ ఉన్న వధూవరులు పరిచయం చేసుకొని మంచి సంబంధాలు కలుపుకొని అవకాశం ఉ ంటుందన్నారు. ఈ అవకాశాన్ని అందరు సద్వియోగం చేసుకోవాలని ఇది మంచి అవకాశం ఉంటుందని అన్నారు. మున్నూరు కాపు తరఫున నిర్వాహకులు బొమ్మకంటి తిరుపతి గుప్తా దంపతులను ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బొమ్మ కట్టి తిరుపతి గుప్తా, జెట్టి లింగం, పుప్పాల లింబాద్రి ,బొడ్ల రమేశ్, నేరెళ్ల దేవేందర్, కోల రాములు, దోమకొండ రమేశ్, ఆకుల ప్రవీణ్ ,జెట్టి లక్ష్మణ్, వజ్జల శ్రీనివాస్, కే రాములు తదితరులు పాల్గొన్నారు

## గాయపడిన యువకునికి ఆర్థిక సాయం



గొల్లపెల్లి జనవరి 05 ప్రజాకలం ప్రతినిధి గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన మారుపాక లింగ బాబు అనే యువకుడికి గత నాలుగు రోజులు క్రితం రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రంగా గాయాలు అవగా మెదడులో రక్తం గడ్డకట్టుకుపోయి హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు వైద్యులు అతనికి చాలావరకు డబ్బులు ఖర్చవుతుంది అని చెప్పారు విషయం తెల్సుకున్న తనతోపాటు చదువుకున్న స్నేహితులు 2007, 2008 బ్యాచ్ వాళ్ళందరూ కలిసి డెబ్బై ఐదు వేల రూపాయలు జమ చేసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రమాదంలో ఉన్న తోటి స్నేహితునికి సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు అలాగే గొల్లపెల్లి లోని రెడ్డి సంఘం పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు . శ్రీకృష్ణ ఫౌండేషన్ వారు పది వేల రూపాయలు సహాయం చేశారు ఇంకా ఎవరైనా సహాయం చేయాలనుకుంటే 8142630027 ఈ నెంబర్ కు గూగుల్ పే ఫోన్ పే చేసి యువకున్ని ఆదుకోవాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో అంకం సతీష్,కట్ట రవి, భక్కశెట్టి రవి ,హరీష్,నిరంజన్ చారి గాదె మధు శ్రీను పాల్గొన్నారు

## అధ్యత్మిక చింతన ద్వారా నే మానసిక ప్రశాంత

### వేములకుర్తి లో హరికృష్ణ నగర సంకిర్తనలో

### ఇస్కాన్ టెంపుల్ అధ్యక్షుడు నరహరి ప్రభుజీ

ఇబ్రహీంపట్నం జనవరి 5 (ప్రజా కలం ప్రతినిధి )

అధ్యత్మిక చింతన ద్వారా నే మానసిక ప్రశాంత లభిస్తుందని ఇస్కాన్ టెంపుల్ అధ్యక్షుడు నరహరి ప్రభుజీ అన్నారు. ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో





పెద్దపుర్ ఇస్కాన్ మందిరం అధ్వర్యంలో గ్రామ సంకిర్తన నిర్వహించారు. అనంతరం అతిపురతన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి అలయం లో నరహరి ప్రభుజి ధనుర్మాస ఉత్సవాలలో భాగంగ హిందూ ప్రవిత్రగ్రధం భగవత్ గిత లోని పలు అంశాలు మానవుడు ఉరుకుల పరుగుల జివితం మానసిక ప్రశాంతత ను గురించి వివరించారు. అనంతరం భగవత్ గితలను పంపిణీ చేశారు. అంతకు ముందు అలయం లో ప్రత్యేక పుజలు నిర్వహించి నరహరి ప్రభును అలయ కమిటీ, యామపుర్ విండో చైర్మన్ అంకతి రాజన్న ,నాయకులు సున్నం సత్యం,పెంట లింబద్రి లు శాలువ పూలమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సురనాథ్ శ్రీనివాస్ దాస్ , బృందం సభ్యులు నిధ్యనంద్ స్వరుప్ దాస్ ,నటవర నరేష్ దాస్,గోవర్ధన్ ,అనిల్,వేధాంగ్,ప్రణయ్ అలయకమిటి అధ్యక్షులు బర్మ మల్లయ్య,సభ్యులు రాధరపు దేవదాస్,కోటగిరి శ్రీనివాస్, కత్రోజ్ సాయికృష్ణ,తోపారపు ప్రభాకర్, మగ్గిడి గంగరాం,భక్తులు పోతరాజు శివరాజం, గుమ్మల తిరుపతి,అరె రమేష్, పోన్నం గణేష్,మాలేపు శ్రీనివాస్, అలయ అర్చకులు మంత్ర రాజం శ్రీనివాస్ చార్యులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి కార్యవర్గం ఏకగ్రీవం

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 05(ప్రజా కలం) పట్టణంలోని 11వ వార్డు పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా నూతన అధ్యక్షులుగా చిలివేరి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా పసునూరి నారాయణ,



ప్రధాన కార్యదర్శిగా సింగని గంగరాజం,సహాయ కార్యదర్శిగా పొన్న సాయిబాబా, కోశాధికారిగా రంగు శ్రీనివాస్,సహాయ కోశాధికారిగా ధ్యావన పెల్లి అనిల్ కుమార్,ఏకగ్రీవంగా ఎన్నికైనారు. వారిని సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం తమ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## మెట్ పల్లి సెల్ పాయింట్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు.

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 05(ప్రజా కలం) గత మూడు ఏళ్లుగా పదవి లో కొనసాగుతున్న అధ్యక్షులు భారత బాల్క రాకేశ్ ను, వారి కార్యవర్గాన్ని మరొక సంవత్సరం పాటు పొడిగించాలని



కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. అధ్యక్షులుగా బాల్క రాకేశ్, ఉపాధ్యక్షులుగా మాధవ్, వసీం కార్యదర్శిగా ఎల్లే శివ, కోశాధికారిగా సంతోశ్, సహాయ కార్యదర్శిగా అజీమ్, గౌరవాధ్యక్షులుగా సంకు ఆనంద్, అయిత శ్రీకాంత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు మహేశ్, జగదీశ్, కోట కిరణ్, అఖిల్, రాకేశ్, మధు, రామకృష్ణ, సునీల్, కోట వాసు, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా చేరే సెల్ పాయింట్ అసోసియేషన్ సభ్యులు తమను సంప్రదించాలని ఈ సందర్భంగా అధ్యక్షుడు రాకేశ్ సూచించారు.

## కోడిపందాలు ఆడుతున్న ఎనిమిది మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు

### -3 కోడిపుంజులు 8 కోడి కత్తులు 7 సెల్ ఫోన్లు 4570 నగదు స్వాధీనం చేసుకున్న ఎస్ఐ ఆర్ ఉమాసాగర్

ఎండపల్లి, జనవరి 05 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామ శివారులోని లో చెరువు సమీపంలో కొంతమంది వ్యక్తులు చట్ట విరుద్ధంగా కోడిపందాలు నిర్వహిస్తున్నారు అనే నమ్మదగిన పక్క సమాచారం మేరకు వెల్గటూర్ ఎస్సై ఆర్ ఉమాసాగర్ మరియు పోలీస్ సిబ్బంది కలిసి వెళ్లి దాడి చేయగా అక్కడ కోడిపందాలు ఆడుతున్న ఎనిమిది మందిని పట్టుకోవడం జరిగింది, వారి వద్ద నుండి 4570/- రూపాయల నగదు 3 కోడి పుంజులు 8 కోడి కత్తులు 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని 8 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్సై తెలిపారు ఎవరైనా చట్ట విరుద్ధంగా కోడిపందాలు,పేకాట ఆడిన ,బెట్టింగ్ కార్యకలాపలు పాల్పడిన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్గటూర్ ఎస్సై ఆర్ ఉమాసాగర్ తెలిపారు.

## మార్బల్ .. టైల్స్ జిల్లా అధ్యక్షునికి యూట్యూబర్స్ సన్మానం

పెద్దపల్లి,జనవరి 05:(ప్రజాకలం ప్రతినిధి)తెలంగాణ యూట్యూబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతినెల మొదటి ఆదివారం నిర్వహించే సమావేశం సందర్భంగా మార్బల్ అండ్ టైల్స్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కల్లపల్లి రవి ని ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెద్దపల్లి పట్టణ బీజేపీ అధ్యక్షులు



కావేటి రాజగోపాల్,తెలంగాణ యూట్యూబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్,కోశాధికారి పసులేటి సదయ్య,జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి,మార్కు లక్ష్మణ్,ధర్మేందర్,కృష్ణ,రమేష్,మహమ్మద్ బాబా,సలేంద్ర రాజన్న,సతీష్,జయదేవ్,మల్లన్న, రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

మార్బల్ .. టైల్స్ జిల్లా అధ్యక్షునికి యూట్యూబర్స్ సన్మానం

పెద్దపల్లి,జనవరి 05:(ప్రజాకలం ప్రతినిధి)తెలంగాణ యూట్యూబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతినెల మొదటి ఆదివారం నిర్వహించే సమావేశం సందర్భంగా మార్బల్ అండ్ టైల్స్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కల్లపల్లి రవి ని ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెద్దపల్లి పట్టణ బీజేపీ అధ్యక్షులు కావేటి రాజగోపాల్,తెలంగాణ యూట్యూబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్,కోశాధికారి పసులేటి సదయ్య,జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి,మార్కు లక్ష్మణ్,ధర్మేందర్,కృష్ణ,రమేష్,మహమ్మద్ బాబా,సలేంద్ర రాజన్న,సతీష్,జయదేవ్,మల్లన్న, రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

సుల్తానాబాద్ జనవరి 05:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని పెద్దపల్లి జిల్లా యూత్ ఆఫీసర్ రాంబాబు అన్నారు. సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నెహ్రూ యువ కేంద్రం,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు.వివిధ గ్రామాల నుంచి వచ్చిన 150 మంది



క్రీడాకారులను పరిచయం చేసుకొని వాలీబాల్,కబడ్డీ, అథ్లెటిక్స్,షటిల్ బ్యాట్మెంటన్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు మార్గంలో నడవకుండా సన్మార్గంలో నడవడానికి క్రీడలు దోహదపడతాయని, క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీర దారుఢ్యనికి దోహదపడతాయని అన్నారు.క్రీడాకారులు గెలుపోవటములను సమానంగా తీసుకోవాలని అన్నారు. వాలీబాల్ విజేతగా సుల్తానాబాద్ జట్టు, ద్వితీయ బహుమతిగా సుల్తాన్పూర్ జట్టు గెలుచుకున్నారు.కబడ్డీ పోటీలలో పోత్కపల్లి జట్టు ప్రథమ బహుమతి గెలుచుకోగా సుల్తానాబాద్ జట్టు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు.షటిల్ బ్యాడ్మింటన్,రన్నింగ్,షాట్ పుట్ విజేతగా నిలిచిన జట్లకు రూ 4 వేల విలువగల స్పోర్ట్స్ కిట్,మెడల్స్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏజీపీ డి. ఆంజనేయులు,స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి,సీనియర్ క్రీడాకారుడు జిలాని,సత్యం సతీష్,నెహ్రూ యువ కేంద్రం సభ్యులు మహేష్, క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

## హిందూ వాహిని జిల్లా సహా సంయోజక్ ఉయ్యాంకార్ సాయి కుమార్

పెద్దపల్లి,జనవరి 05:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

సనాతన ధర్మరక్షణ కై యువత ముందుకు రావాలని హిందూ వాహిని జిల్లా సహా సంయోజక్ ఉయ్యాంకార్ సాయి కుమార్ పిలుపునిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు



చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు రాగం శ్రీధర్ పాల్గొని హిందూ వాహిని నగర కమిటీని నియమించారు.ఈ సందర్భంగా జిల్లా సహా సంయోజక్ ఉయ్యాంకార్ సాయి కుమార్ మాట్లాడుతూ దేశంలో పరిస్థితులను యువత గమనించి సమాజ సేవకై సనాతన ధర్మరక్షణకు కంకణ బద్ధులై ధర్మ రక్షణ చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.యువత చెడు అలవాట్లకు బానిసగా మారుతూ తను హిందువుననే మాటే మరిచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దేశం హిందువులదని దాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదేనని ప్రతి ఒక్కరు వారి బాధ్యతగా ధర్మాన్ని కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సభ్యులు సంతోష్ రెడ్డి,జిల్లా సహా సంయోజక్ శ్రీకాంత్,నగర అధ్యక్షులు పూశాల సామ్ సుందర్,వివిధ అయం ప్రముఖులుగా క్రాంతి,ప్రవీణ్,మహేష్,మారుతి,చరణ్ లను నియమిస్తూ 50 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని నియమించినట్లు పేర్కొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

### -అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు

### -ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన




పెద్దపల్లి,జనవరి 05:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు సూచించారు.రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ఆటో స్టాండ్ డ్రైవర్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏఎంవీఐ మధు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు తప్పనిసరిగా రహదారి భద్రతా నియమాలు తెలిసి ఉండాలన్నారు. ఆటోలకు అన్నిఅర్హత పత్రాలు తప్పనిసరని తెలిపారు.ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను అనుమతించవద్దని,డ్రైవర్ సీటులో ప్రయాణికులను కూర్చోబెట్టవద్దన్నారు.మద్యం తాగి ఆటో నడపరాదు అని,డ్రైవింగ్ లైసెన్సు లేకుండా డ్రైవింగ్ చేయరాదు అని,డ్రైవర్ యూనిఫామ్ వేసుకోవాలని తెలిపారు.రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ఆటోలను నడపాలని ఎక్కడపడితే అక్కడ తమ ఆటోలను నిలుపరాదు అని,నిర్దేశిత స్థలంలో మాత్రమే నిలపాలని ఎవరైనా రోడ్డు భద్రత నియమాలు పాటించక ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అదేవిధంగా ఆటోలో ప్రయాణించే ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆటో డ్రైవర్ సంబంధించి పూర్తి వివరాలను స్టిక్కర్ల రూపంలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది,ఆటో డ్రైర్లు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులను కలుసుకోవడం గొప్ప అనుభూతి

### -ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పెద్దపల్లి,జనవరి 05:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పూర్వ విద్యార్థులను కలుసుకోవడం గొప్ప అనుభూతి అని అలనాటి సిద్దార్థ సెకండరీ పాఠశాల ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.పెద్దపల్లి సిద్దార్థ సెకండరీ పాఠశాల 1998-99 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు చప్పట్లతో సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఆహ్వానించారు.ఉపాధ్యాయులకు పుష్ప గుచ్చాలు అందజేస్తూ వేదిక పైకి సగౌరవంగా తీసుకెళ్లారు.

పాఠశాలలో బోధించిన ఉపాధ్యాయులు బాదం రమేష్, మాలకొండయ్య,వెంకటస్వామి,శ్రీనివాస్,సుప్రపసన్న,రమేష్,అహ్మది భేగం లు హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశలో మంచి మార్గంలో నడవాలని కొన్ని సందర్భంలో దండించామని,వాటిని విద్యార్థులు తప్పు పట్టుకోవద్దన్నారు.తాము విద్యాబుద్దులు నేర్పిన విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో రాణిస్తుండడం ఎంతో గర్వకారణమన్నారు.దాదాపు 26 ఏళ్ల తర్వాత కలుసుకోవడం ఎంతో




సంతోషంగా ఉందన్నారు.వ్యక్తిగత ఎదుగుదలతో పాటు సమాజహితమైన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.స్నేహితులందరూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలు,మెమంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో సుమారు 40 మంది విద్యార్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గుజ్జుల

జూలపల్లి,జనవరి 05:(ప్రజాకలం ప్రతినిధి))

మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ కొంపల రాజన్న సోదరుడు కొంపల లచ్చయ్య ఇటీవల మరణించగా ఆయన కుటుంబాన్ని ఆదివారం బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు,పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి పరామర్శించారు.సంతాపం



వ్యక్తం చేశారు.మృతికి కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఆయన వెంట మండల అధ్యక్షులు కొప్పుల మహేష్,బీజేపీ సీనియర్ నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్, మెండే రాజయ్య,కొమ్మ ఐలయ్య,కళ్లెం దామోదర్ రెడ్డి,పెద్దోళ్ల ఐలయ్య,మెరుగు కనకన్నా,బుసారపు రవీందర్ గౌడ్,ఆవుల రాజు,కంచి శ్రీనివాస్,గడ్డం మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## మరిమడ్ల రోడ్డు పరిశీలించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

రుద్రంగి, జనవరి 5,(ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల రుద్రంగి మెడలం మానాల - మరిమడ్ల రోడ్డు ఏర్పాటు ఇక్కడి ప్రాంత ప్రజల ఎన్నో ఏండ్ల చిరకాల కోరికని బాల్కొండ శాసనసభ్యులు మాజీ మంత్రి వేముల



ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈ మానాల ప్రాంత ప్రజల బంధుత్వాలు ఎక్కువగా మరిమడ్ల వైపు ఉండటంతో నేను ఎప్పుడు మానాల వచ్చిన ఈ రోడ్డు మంజూరు చేయమని ప్రజలు నన్ను అడిగేవారని అన్నారు. గత ప్రభుత్వంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి నిధులు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకొచ్చి పనులు ప్రారంభించామని అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన పనులు తప్ప గత సంవత్సర కాలంగా పనులు కొనసాగడం లేదని, తొందరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 2001-02 ప్రజ్ఞాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్లో చదివిన విద్యార్థులు

### 22 ఏళ్ల తర్వాత కలవడం ఆనందంగా ఉంది

గజ్వేల్:05 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు,చిలిపి పనులు కష్టం,సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో గౌరారం హిల్ 7 రిసార్ట్ లో కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హెూదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజ్ఞాపూర్ పాఠశాలలో 2001-02 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది.రెండు దశబ్దాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు,ఉద్యోగాల్లో కొందరు, సహదర్మచరినిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది.ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు.వచ్చిన పూర్వ సమ్మేళనం రిసార్ట్స్ ఆవరణలో పొద్దు పోయే వరకు గడిపి నువ్వు స్కూల్లో తిన్న బెత్తం దెబ్బలు,తాము చేసిన అల్లరి ఇప్పుడూ తమ జీవితంలో ఎదుర్కొంటున్న విషయం తెలిపారు బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు యూసుఫ్ ఖాన్ నరసయ్య, లక్ష్మణస్వామి, రామ్ రెడ్డి, కేశవరెడ్డి, కాశీనాథ్ విజయలక్ష్మి తమ అనుభవాలను చెప్పగా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ హామీల అమలులో విఫలం

### -బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణ రెడ్డి

జూలపల్లి,జనవరి 05:(ప్రజాకలం ప్రతినిధి)

రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి అలవికాని హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను



నట్టేట ముంచిందని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి అన్నారు.జూలపల్లి మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.రేవంత్ ప్రభుత్వం ఇష్టారీతిన దొంగ హామీలిచ్చి నిరుద్యోగులకు,రైతులకు, మహిళలకు,వృద్ధులకు, వికలాంగులను సహా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్, మెండే రాజయ్య,కొమ్మ ఐలయ్య,కళ్లెం దామోదర్ రెడ్డి,పెద్దోళ్ల ఐలయ్య,మెరుగు కనకన్నా,బుసారపు రవీందర్ గౌడ్,ఆవుల రాజు,కంచి శ్రీనివాస్,గడ్డం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూ.పి.ఎస్ వద్దు ఓపిఎస్ ముద్దు


### -సీపీఎస్ యూనియన్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మల్లికార్జున్

గజ్వేల్:05 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

పాత పెన్షన్ ఉద్యమ నేపథ్యంలో కేంద్రం ఉద్యోగుల మీద యు.పి.ఎస్ పేరుతో కొత్త నాటకానికి తెర లేపిందని సీపీస్ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మల్లికార్జున్



ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం గజ్వేల్ పట్నంలో ఏర్పాట్లు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఎస్ అంతానికి సంఘం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, చట్ట సభల్లో సీపీఎస్ ఉద్యోగుల గొంతుక వినిపించాలంటే టి ఎస్ సి పి ఎస్ ఈ యూ నుండి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఉద్యమ కార్యాచరణ లో భాగంగా నే ఎమ్మెల్సీ అభ్యర్థి గా ఇన్నారెడ్డి ని ప్రకటించడం జరిగిందని ఈ ఎన్నికల్లో సీపీఎస్ అభ్యర్థి గెలుపు ద్వారా సిపిఎస్ రద్దుకు మరో ముందడుగు పడ్డట్లే అని చెప్పారు . ఇటీవల కేంద్ర మంత్రి వర్గం యూపీఎస్ విధానం ను ఆమోదం తెలపిందని, ఏప్రిల్ 1న 2025 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ ఏకీకృత పెన్షన్ విధానం అనేది కేవలం ఉద్యోగులను మోసగించి, కార్పొరేట్ల కడుపు నింపడానికి వచ్చింది తప్ప ఉద్యోగి కుటుంబానికి సామాజిక భద్రత చేకూర్చే పథకం కాదని దీన్ని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన సమయం ఆసన్నమైనదని మల్లికార్జున్ తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమల రెడ్డి ఇన్నారెడ్డి ని ఎమ్మెల్సీ గా గెలిపించి చట్ట సభల్లో కి పంపిచినట్లయితే సిపిఎస్ రద్దు కోసం శక్తివంచన లేకుండా కృషి చేయడంతో పాటు మోడల్ స్కూల్ కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను ఖచ్చితంగా పరిస్కరిస్తాం అని తెలపడం జరిగింది.




## కరాటే పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థుల ప్రభంజనం

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 05.

రాష్ట్రస్థాయి ఇంటర్ డోజో కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థులు 14 బంగారు పథకాలు సాధించారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు, అండ్ స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. రెంజుకి షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆదివారం మెదక్ జీ కే ఆర్ గార్డెన్ లో రాష్ట్ర సాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి సుమారు 1500 మంది విద్యార్థులు పాల్గొనగా సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణం లచ్చపేట మోడల్ స్కూల్ ఐశ్వర్య, వర్షిని, విహాన్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లక్షిత, అర్చన, ఎంపీపీఎస్ స్కూల్ చరణ్, భవ్య శ్రీ, అక్షిత, అక్షయ, సరస్వతి గ్లోబల్ స్కూల్ రిషిక్, భరద్వాజ్, గాయత్రి వివేకానంద విద్యాలయం మనశ్విన్ మాస్టర్ మైండ్ స్కూల్ హర్షవర్ధన్, ఋషి విద్యాలయం శ్రేయన్స్ బంగారు పథకాలు సాధించారు. బంగారం పతకాలు సాధించిన విద్యార్థులను అలానే కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ నీ రెంజుకీ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు మాస్టర్ నగేష్, ప్రతాప్ సింగ్, అశోక్, నవీన్ కుమార్, హరి అభినందించారు.

# నాడు బెల్లం తయారీలో వెంకంపల్లి ఆదర్శం.

## - నేడు బెల్లం కోసం ఆరాటం
## - బెల్లం కోసం దుకాణాలకు పరుగులు

**నాగిరెడ్డిపేట్ జనవరి5 ప్రజాకలం**

ఒకనాడు నల్ల బెల్లం తయారు చేయడంలోను ఆ తర్వాత నల్ల బెల్లం పై నాటి ప్రభుత్వం విధించిన ఆంక్షల కారణంగా నల్ల బెల్లం తయారీకి స్వస్తి పలికి తెల్ల బెల్లం తయారు చేస్తూ జిల్లాలోనే ఆదర్శంగా నిలిచారు ఆ ఊరు రైతులు. మండలం లోని వెంకంపల్లి గ్రామ రైతులు బెల్లం తయారు చేయడంలో నాడు జిల్లాలోనే అందరూ రైతులకు ఆదర్శంగా నిలిచారు. అయితే నల్ల బెల్లం తయారు చేయడాన్ని నాటి ప్రభుత్వం ఆంక్షలు విధించారు
దీంతో నల్ల బెల్లం తయారు చేయడాన్ని నిలిపివేశారు.నల్ల బెల్లానికి స్వస్తి పలికి తెల్ల బెల్లం తయారీకి నిమగ్నమయ్యారు. ఈ గ్రామంలో చెరుకు ఉత్పత్తికి బెల్లం తయారీకి అనువైన భూములు ఉన్నాయి. మంజీర నది పరివాహక ప్రాంతం కావడం తో నల్లరేగడి భూములున్నాయి. అందువల్ల ఇక్కడి రైతులు బెల్లం తయారీకి ఆసక్తి చూపేవారు. అందుకోసం ఈ గ్రామంలో ప్రభుత్వం రాయితీ పై అందించిన డ్రిప్ ఇర్రిగేషన్ వధకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారు. ఈ గ్రామంలో సుమారు 5 వందల ఎకరాల వరకు డ్రిప్ ఆధారంగా చెరుకు పంటను సాగు చేసేవారు.కాగా నల్ల బెల్లం పై ఉన్న ఆంక్షల కారణంగా తెల్ల బెల్లం తయారీకి మొగ్గు చూపారు.అందుకు బెల్లం తయారీకి అవసరమైన కూలీలను ఆంధ్ర ప్రదేశ్ లోని విశాఖ,విజయనగరం జిల్లాల నుండి రప్పించి బెల్లం తయారు చేసేవారు. వీరికి క్వింటాలు బెల్లం తయారు (వండడం) కోసం 2 వందల రూపాయలు చెల్లించారు. చెరుకు తోట నుండి చేరుకును నరికి బెల్లం తయారు చేసే షెడ్ వరకు చేర్చే వరకు ఇతర కూలీలను ఏర్పాటు చేసేవారు. ఈ కూలీలు తోట నుండి చేరుకును నరికి బెల్లం వండే షెడ్ వరకు చేర్చడానికి క్వింటాలు బెల్లం తయారీకి రవాణా,కూలిలు కలిపి 3 వందల రూపాయలు చెల్లించేవారు. విద్యుత్ చార్జీలు అదనంగా చెల్లించేవారు.ఇలా ఆరుగాలం కష్టించి పండించిన చెరుకు సాగు బెల్లం తయారీ వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం మంచి లాభాలు వచ్చాయని సంబర పడేవారు. నాడు రైతులు తయారు చేసిన బెల్లాన్ని ముద్దలుగా, చిన్న చిన్నగా కిలో,అర్ధ కిలో సైజులో గుండ్రంగా బెల్లం ముద్దలు తయారు చేసేవారు. అలాంటి చిన్న చిన్న బెల్లం ముద్దలను బంధువులకు,మిత్రులకు పండుగలకు పంపించేవారు. కానీ నేడు ఆనాటి పద్ధతులు కానరావడం లేదు. పండుగ వచ్చిందంటే బెల్లం కోసం దుకాణాల వెంట పరుగులు తప్పడంలేదు. దుకాణాల్లో కొనుగోలు చేసిన బెల్లం అసలిదా లేక నకిలిదా అన్న విషయం తెలియదు. ప్రస్తుతం ఈ గ్రామంలో చేరుకును ఉత్పత్తి చేస్తున్నారు.కానీ తక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు.అలా ఉత్పత్తి చేస్తున్న చేరుకును చెరుకు నరికే యంత్రాల ద్వారా చేరుకును నరికించి గాయత్రి షుగర్ ఫ్యాక్టరికి తరలిస్తున్నారు. చాలా తక్కువ ఎకరాల్లో చేరుకును సాగు చేస్తూ పెద్ద మొత్తంలో వరి పంటను సాగు చేస్తున్నారు. ప్రభుత్వం బెల్లం తయారీని ప్రోత్సహించి రైతులకు అనుకూలంగా మద్దతు ధర కల్పిస్తే బెల్లం తయారీ కొనసాగిస్తారు.



## స్పూర్తిధాయక జీవితాన్ని కొనసాగించాలి

### భక్తి శ్రద్ధలతో సరస్వతీ మాత విగ్రహం ఏర్పాటు
### పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో గురువుల హితవు



మెదక్ జనవరి 5 రేగోడ్ ప్రజా కలం ప్రతినిధి :పూర్వ విద్యార్థులు స్ఫూర్తిదాయాకమైన జీవితాలను సంతోషకరంగా కొనసాగించాలని ఉపాధ్యాయులు హితవు పలికారు. మండల కేంద్రమైన రేగోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 వ పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం నాడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన సరస్వతీ మాత విగ్రహాన్ని భక్తి శ్రద్ధలతో పూజలు చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలు, మెమెంటోలతో సత్కరించారు. ఉపాధ్యాయులు పాఠశాలలో పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం కొనసాగిస్తున్న విద్యార్థుల వ్యక్తిగత జీవితాలలో కూడా ఆలోచనాత్మకంగా వ్యవహరించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రేగోడ్ పాఠశాలలో విద్యాప్రమాణాలను పెంపొందించేందుకు అప్పటి టీచర్లు చేసిన కృషి మరువలేనిదని విద్యార్థులు ఉపాధ్యాయులను కొనియాడారు. వారు అందించిన విద్యాబుద్ధుల కారణంగానే ప్రస్తుతం మంచి స్థాయిలో ఉన్నామన్నారు. పాఠశాలలో సరస్వతీ మాత విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు వక్తలు దాత సంగమేశ్వర్ ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాందేవ్,నాగేశ్వర్ రావు,బెతయ్య,గోవింద్ రామ్,నరేందర్,రేగోడ్ ఉన్నత పాఠశాల హెచ్.ఎం సుశీల, పీ ఆర్టీయూ మండల అధ్యక్షుడు అంజిబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ కె సి జి ఎఫ్ బుద్ధ పూర్ణిమ, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ప్రజా కలం ప్రతినిధి జనవరి 05 హైదరాబాద్ హిమాయత్ నగర్ లో జరిగిన కార్యక్రమానికి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టీపుల్ . డా.పుల్లూరి ప్రకాష్ అంతర్జాతీయ స్థాయిలో వాసవి క్లబ్బులు అందిస్తున్న సేవా కార్యక్రమలను




వివరిస్తూ.. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు గత సంవత్సరము దాదాపు 70 కోట్ల సేవ కార్యక్రమములు చేసామని తెలిపారు. ఈ సంవత్సరం మరిన్ని సేవాకార్యక్రమాలు అంతర్జాతీయ స్థాయిలో చేస్తున్నట్టు వాసవీ క్లబ్ బుద్ధపూర్ణిమ అధ్యక్షునిగా మ్యడం చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శిగా మంచికొండ రఘుకుమార్, కోశాధికారిగా ఎన్.ఆర్.మురలీకృష్ణ లచే జిల్లా గవర్నర్ . ఇరుకుల్ల ప్రదీప్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి, కేబినెట్ సెక్రటరీ వనం నరేందర్, రీజియన్ చైర్మన్ కందుకూరి రమేష్ గుప్తా, వ్యవస్థాపక అధ్యక్షుడు బొజ్జా మధుసూధన్, జోన్ చైర్మన్ ప్రొద్దుటూరి వీరభద్రుడు, జిల్లా ఇంచార్జీ చిలమకూరి నరేంద్ర, తధితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కు నూతన 2025 సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు.

నాగిరెడ్డిపేట్ జనవరి5ప్రజాకలం

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు. 2025 కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఆదివారం ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీదర్ గౌడ్, నాయకులు రాం చంద్రారెడ్డి,విక్రాంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,దివిటి కిష్టయ్య, సంజీవులు, సిద్దిరాములు,గోపాల్,భూమా రవిగౌడ్,మధు, సురేందర్ గౌడ్ ఉన్నారు.

## ప్రశాంత్ కిషోర్ అరెస్ట్.. దీక్షా శిబిరం నుంచి..

బీహార్‌లో టెన్షన్ నెలకొంది. ఆ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్న జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నాల్రోజుల నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ఆయన్ను సోమవారం తెల్లవారుజామున 4 గంటలకు పాట్నా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గాంధీ మైదాన్ నుంచి పీకేను బలవంతంగా అంబులెన్స్‌లోకి ఎక్కించారు. ఈ సమయంలో ఆయన మద్దతుదారులు తీవ్రంగా ప్రతిఘటించారు.చెప్పినా వినకపోవడంతో :బీపీఎస్సీ వ్యవహారంలో దీక్ష చేస్తున్న ప్రశాంత్ కిషోర్‌తో పాటు ఆయన 150 మంది మద్దతుదారుల మీద పాట్నా పోలీసులు అంతకుముందు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. చట్టవిరుద్ధమైన ఆందోళన అని అన్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం గర్దానీ బాగ్‌లో కాకుండా వేరే ప్రదేశంలో ధర్నా చేయడం కరెక్ట్ కాదని చెప్పారు. కానీ గాంధీ మైదాన్‌లోనే నిరసనకు దిగారు ప్రశాంత్ కిషోర్. దీంతో ఆయన్ను అరెస్ట్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

# కరీంనగర్‌లో తన మొదటి అవుట్‌లెట్‌ను ప్రారంభించిన గ్రావ్టన్ మోటార్స్






**కరీంనగర్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):**

హైదరాబాద్‌కు చెందిన ఫుల్-స్టాక్ ఈవీ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ, సుస్థిర మొబిలిటీలో అగ్రగామి అయిన గ్రావ్టన్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ కరీంనగర్‌లో తన మొదటి కంపెనీ యాజ మాన్యంలోని అవుట్‌లెట్‌ను ప్రారంభించడం ద్వారా ఒక చారిత్రాత్మక సందర్భాన్ని నమోదు చేసింది. ఈ మైలు రాయి గ్రావ్టన్ ప్రయాణాన్ని వేడుక చేసుకుటూనే భారతీయ ఈవీ రంగంలో భవిష్యత్ వృద్ధి, ఆవిష్కరణలకు పునాది వేసింది. ఈ కార్యక్రమంలో గౌరవనీయ శ్రీ గంగుల కమలాకర్, ఎమ్మెల్యే, కరీంనగర్ నియోజకవర్గం, తెలంగాణ పాల్గొన్నారు. భారతదేశ భవిష్యత్ చలనశీలతను నడపడంలో సుస్థిర ఆవిష్కరణల ప్రాముఖ్యతను ఆయన ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకులు, సీఈఓ శ్రీ పరశురామ్ పాకా తన చిన్ననాటి ఉపాధ్యాయునికి (ఈ ప్రాంతానికి చెందినవారు) మొదటి రిజిస్టర్డ్ గ్రావ్టన్ క్వాంటా ఈవీ మోటార్‌సైకిల్‌ను బహుకరించారు. ఈ కృతజ్ఞతాపూర్వక చర్య గ్రావ్టన్ ప్రధాన విలువలైన గౌరవం, సమాజంతో నిమగ్నత, అర్థవంతమైన అనుబంధాలకు నిబద్ధతను సూచిస్తుంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకులు & సీఈవో పరశురామ్ పాక మాట్లాడుతూ, "కరీంనగర్‌లో మా మొదటి షోరూమ్ ప్రారంభించడం గ్రావ్టన్ మోటార్స్‌కు శుభపరిణామం. ఇది కేవలం వ్యాపార మైలురాయి కాదు, ఇది ఈ ప్రాంతానికి మరియు పెద్ద కలలు కనడానికి నన్ను ప్రేరేపించిన వ్యక్తులకు కృత జ్ఞతలు తెలియజేసుకోవడం. భారతదేశంలోని ప్రతి మూలకు ప్రపంచ స్థాయి ఎలక్ట్రిక్ మొబిలిటీ ఉత్పాదనలను తీసుకురావడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని అన్నారు. షోరూమ్‌ను ప్రారంభించిన గౌరవనీయ శ్రీ గంగుల కమలాకర్, ఎమ్మెల్యే, కరీంనగర్ నియోజకవర్గం, తెలంగాణ మాట్లాడుతూ.. "కరీంనగర్ నేడు ఆవిష్కరణలకు, సుస్థిరతకు కేంద్రంగా గర్వంగా నిలుస్తోం ది. అంకితభావం, పట్టుదల పరివర్తనాత్మక పురోగతికి ఎలా దారితీస్తుందో గ్రావ్టన్ మోటార్స్ కృషి ఉదాహారణగా నిలుస్తోంది. ఈ విజయానికి గాను పరశురామ్ మరియు అతని బృందాన్ని నేను అభినందిస్తున్నాను మరియు హరిత భవిష్యత్తును రూపొందించడంలో వారు గొప్ప విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. గ్రావ్టన్ ప్రధాన ఉత్పాదన అయిన క్వాంటా తన రికార్డ్-బ్రేకింగ్ K2K ప్రయాణంతో ఇప్పటికే సంచలనాలను సృష్టిం చింది. ఇది కేవలం 6.5 రోజుల్లో 4,011.9 కి.మీ. ప్రయాణాన్ని పూర్తి చేసింది. క్వాంటా అనేది శక్తివంతమైన BLDC హబ్ మోటార్, అధునాతన LMFP బ్యాటరీ మరియు హై-స్ట్రెంగ్త్ రిబ్-కేజ్డ్ ఛాసిస్‌తో సహా అన్ని కీలక భాగాలను అంతర్గతంగా రూపొందించి, అభివృద్ధి చేసిన మొదటి 100% "మేడ్ ఇన్ ఇండియా" ఈవీ మోటార్‌సైకిల్. సంప్రదాయ పెట్రోల్-ఇంధన మోటార్‌సైకిళ్లతో పోలిస్తే, క్వాంటా తన యజమానులకు ఖర్చులను ఆదా చేస్తుంది. ఉదాహరణకు, క్వాంటాతో కేవలం రూ.20 నుంచి రూ.30 ఖర్చుతో కరీంనగర్ నుంచి హైదరాబాద్ కు 150 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చు. క్వాంటా అనేది అధిక-పనితీరు గల వాహనం. ఇది శక్తివంతమైన BLDC హబ్ మోటార్‌తో పని చేస్తుంది. ఇది భారీ 170Nm టార్క్‌ను అందిస్తుంది. దీని 17" చక్రాలు మరియు 183 మిమీ అధిక గ్రౌండ్ క్లియరెన్స్ కారణంగా, క్వాంటా అన్ని రహదారి పరిస్థితులు, విభిన్న రకాల ప్రాంతాల్లో తేలికగా ప్రయాణించగలదు.






### ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై

# మేధావుల సంఘీభావ సభను విజయవంతం చేయండి

### మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు మంద దేవేందర్, ఆర్టీసీ ఎంఈఎఫ్ ఇన్చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ





సికింద్రాబాద్,జనవరి05,(ప్రజా కలం ప్రతినిధి)

జనవరి11 న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై మేధావుల సంఘీభావ సభకు హాజరు కావాల్సిందిగా మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేందర్ ప్రసాద్,ఎం ఈ ఎఫ్ ఆర్టీసీ ఇన్చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగలు కోరారు.ఆదివారం సికింద్రాబాద్ జేబీఎస్ బస్టాండ్ వద్ద ఆర్టీసీ ఎంఈఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన లక్ష్మణ మాదిగ,దేవేందర్ మాదిగలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని చెప్పడానికి మేధావుల జోక్యం ఎంతైనా అవసరం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను అమలు చేస్తానని చేసిన ప్రకటనను కట్టుబడి ఉండడానికి పౌర సమాజం ఒత్తిడి ఎంతైనా అవసరం ఉందని మాదిగ సమూహం తమ భవిష్యత్తు గురించి ఆందోళనలో ఉన్నప్పుడు వారికి అండగా ఉండడం మేధావులుగా బుద్ధి జీవులుగా బాధ్యత ఉన్నందున అన్ని సామాజిక సమూహాల కలయికతో సంఘీభావంతో జరుగుతున్న ఈ మేధావుల సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉద్యోగులుగా, మేధావులుగా మనందరం ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా పిలుపునిస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో మహాజన జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు చుంచు అశోక్, శేషన్న,రాంప్రసాద్,బాబు అజిత్ సింగ్,కమల్ తదితరులు పాల్గొన్నారు.



## చిట్టి అందోల్‌నందిని కి యోగలో అవార్డు

హైదరాబాద్, జనవరి 5 (ప్రజాకలం ప్రతినిధి):

శ్రీ వంగా అనంత రెడ్డి గార్డెన్లో శ్రీ రఘు గురు ఆధ్వర్యంలో దత్త ఫౌండేషన్ సప్తమ వార్షికోత్సవ "మహా సత్సంగ్ లో "జరిగిన యోగ ప్రదర్శనలో చిట్టి ఆందోల్ నందిని ( షాపూర్ నగర్) అత్యుత్తమ ప్రదర్శన కనబరచి బహుమతి/ అవార్డు పొందింది.ఈ అవార్డు బ్రహ్మ శ్రీ శ్రీ శ్రీనివాస బంగారయ్య శర్మ మరియు శ్రీ రఘు గురు చేతుల మీదుగా ప్రదానం చేసారు. ఈ కార్యక్రమానికి యోగ గురువులు మరియు వివిధ ప్రాంతాలకు చెందిన సాధకులు పాల్గొన్నారు.

## ఏఎస్ రావు నగర్ లో రాక్వెల్ శాఖ ప్రారంభం

మల్కాజిగిరి,జనవరి05(ప్రజా కలం ప్రతినిధి)

కమర్షియల్ రిఫ్రిజిరేషన్ ఉత్పత్తులు,ఆధునిక యంత్రాలను అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ తయారు చేస్తున్న రాక్వెల్ ఉత్పత్తులు పారిశ్రామిక రంగంలో నూతన ఒరవడులను



సృష్టిస్తుందని రాక్వెల్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ గుప్తా అన్నారు.ఏఎస్ రావు నగర్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో ఆదివారం'రాక్వెల్ ఫ్రీజర్' సంస్థ హైదరాబాద్ మహానగరంలో తన ఏడవ శాఖను లాంఛనంగా ప్రారంభించారు.రాక్ వెల్ఫేర్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై,వి ఎస్ ఎంటర్ప్రైజెస్ రాక్వెల్ ఫ్రాంచైజ్ యజమాని వి శివప్రసాద్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రీజింగ్ టెక్నాలజీలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ ఫ్రీజర్లు, వాటర్ కూలర్లు,డిస్పెన్సరీలు, మిఠాయి షోకేజిలు,బార్ రిఫ్రిజిరేషన్ యూనిట్లు వంటి శీతలీకరణ యూనిట్లను మార్కెట్ కన్నా తక్కువ ధరలకే అత్యుత్తమ నాణ్యతతో అందజేస్తున్నట్లు తెలిపారు.

# సీఎంఆర్ కాలేజ్ హాస్టల్ ఘటనలో ఇద్దరి అరెస్ట్

### కాలేజ్ చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి సహా మరో ఏడుగురిపై కేసు నమోదు

హైదరాబాద్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):

మెడ్చల్‌లోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీ కేసులో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. బీహార్‌కు చెందిన నంద కిశోర్, గోవింద్ కుమార్‌లను పోలీసులు అదుపులోకి విచారించగా అసలు నిజాలు వెలుగులోకి వచ్చాయి. బాలికల వాష్ రూమ్ లో కెమెరా తో రికార్డు చేసినట్లు పోలీసు విచారణలో తెలిందని పోలీసులు తెలిపారు.అమ్మాయిల హాస్టల్లోని బాత్రూమ్‌లలో తొంగిచూసినట్లు, దురుద్దేశపూర్వకంగా అమ్మాయిల బాత్రూమ్‌లలో కిశోర్, గోవింద్ నీచ పనికి పాల్పడ్డారని వెల్లడించారు.కిశోర్,గోవింద్ తోపాటు మరో ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గోపాల్ రెడ్డితో పాటు పలువురి పై కేసు నమోదు సీఎంఆర్ కాలేజీ చైర్మన్ చామకూర గోపాల్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు.మరోవైపు కాలేజీ డైరెక్టర్ మాదిరెడ్డి జంగారెడ్డి, ప్రిన్సిపల్ అనంతనారాయణ, వార్డెన్ ప్రీతిరెడ్డి, క్యాంపస్ వార్డెన్ ధనలక్ష్మిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. విద్యార్థినులను ఉద్దేశించి కిశోర్, గోవింద్ అసభ్యకరంగా మాటలాడిన నేపథ్యంలో వారు ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించుకోకుండా వదిలిపెట్టిందని వివరించారు.దీంతో విద్యార్థినుల ఆందోళనను పరిగానిచ్చాక పోగా వారిపై కేసులు నమోదు చేశారు. విద్యార్థినుల వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించినందుకు యాజమాన్యంపై కేసులు పెట్టారు.ఈనెల 2వ తేదీన హాస్టల్ బాత్‌రూమ్‌లలో సీక్రెట్ కెమెరాలు అమర్చినట్లు ఆరోపణలతో విద్యార్థినులు ఆందోళనకు దిగారు. తాము స్నానం చేస్తుండగా వీడియోలు రికార్డ్ చేస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. తమ ప్రైవసీపై దాడి జరిగిందని ఆరోపిస్తూ,నిందితులను కఠినంగా శిక్షించాలని విద్యార్థినులు డిమాండ్ చేశారు. ఈ ఘటనకు కారకులను కఠినంగా శిక్షించాలని వారు తెలిపారు. విద్యార్థినులు ఆందోళన నేపథ్యంలో కాలేజ్ హాస్టల్ ఘటనలో వార్డెన్ ప్రీతి రెడ్డిని యాజమాన్యం సస్పెండ్ చేసింది.

కేసు నమోదు వివరాలు

CR.NO. 02/2025 U/S 77, 125, 49 & 239 ఆఫ్ BNS & సెక్షన్ 11 R/w 12, 16 R/w 17 ఆఫ్ POCSO చట్టం. CMR కళాశాల విద్యార్థుల ఫిర్యాదు ఆధారంగా, SHO–మేడ్చల్ PS BNS యొక్క ఎఫ్ఐఆర్ చ 02/2025 U/s 77 ఁ% 125లో కేసు నమోదు చేశారు.

ఒక వైపు వార్డెన్ల నిర్లక్షం,మరో వైపు అణచివేత CMR బాలికల హాస్టల్ వార్డెన్‌లుగా పనిచేస్తున్న KV ధనలక్ష్మి, అల్లం ప్రీతి రెడ్డి బాధిత బాలికలు సంఘటనను వారి దృష్టికి తీసుకువెళ్లినా నిర్లక్ష్యంగా వ్యవహారించారని పోలీసుల విచారణలో గుర్తించారు. కేవీ ధనలక్ష్మి, అల్లం ప్రీతి రెడ్డి తీవ్రమైన సంఘటన పట్టించుకోలేదని ఈ విషయాన్ని పోలీసులకు, బాధితుల తల్లిదండ్రులకు తెలియజేయ లేదని స్పష్టంచేశారు.మరోవైపు విద్యార్థులను అణిచివేసేందుకు ప్రయత్నించారని వివరణ ఇచ్చారు. తీవ్రమైన పదజాలంతో బాధితులను అవమానించారని పేర్కొన్నారు.వరాహబట్ల అనంత నారాయణ, మాదిరెడ్డి జంగా రెడ్డి, చామకూర గోపాల్ రెడ్డి కింది స్థాయి సిబ్బందకెవి ధనలక్ష్మి , అల్లం ప్రీతిరెడ్డి పై ఒత్తిడి తెచినట్లు తెలిసింది.




**సీఎంఆర్ యాజమాన్యం విచారణ చేయాలి**

కేసు విచారణలో ఉందండంతో కాలేజీ స్టాఫ్ అండ్ మేనేజ్‌మెంట్ అంటే కెవి ధనలక్ష్మి ,అల్లం ప్రీతిరెడ్డి,వరహాబట్ల అనంత నారాయణ, మాదిరెడ్డి జంగా రెడ్డి, చామకూర గోపాల్ రెడ్డి పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసుచేదించడంలో మేడ్చల్ ఏసీపీ బి. శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏసీపీ సత్య నారాయన, మేడ్చల్ ఎస్‌హెచ్‌వో, సబ్ ఇన్‌స్పెక్టర్లు మన్మధరావు, అశోక్, అనిత, కీలక పాత్ర పోషించారు.

# బేకరీలో ఓల్డ్ రమ్ము కలకం

### రమ్ముతో ప్లామ్ కేక్,ఆహారం కల్తీ,చివరికి కటకటాలు

కంటోన్మెంట్ : జనవరి 5 ప్రజాకలం ప్రతినిధి

ఆహారం కల్తీ కావడం,ఆపై అనారోగ్యం పాలవడం సర్వ సాధారణమైంది.గ్రేటర్ హైదరాబాద్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు చేపట్టిన తనిఖీల్లో ఈ విషయం వెలుగు చూసింది. తాజాగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఓ బేకరీని తనికీలు చేసిన వారికి భయంకరమైన నిజాలు వెలుగుచూసాయి. కారా?నా లో వ్యాక్స్ బేకరీ పేరుతో ఓ బేకరీ నడుస్తోంది. పిల్లలు పెద్దలు అందరు ఈ బేకరీలో తయారు చేసిన ఆహారంను లొట్టలేసుకుంటూ లాగిస్తున్నారు. ఇది బాగానే ఉంది,అసలు కథ మాత్రం వేరే లెవెల్ లో ఉంది. ఇక్కడ తయారుచేసే ఆహారంలో ఓల్డ్ మంక్ రమ్మును వినియోగిస్తున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేయగా బట్ట బయలయింది.ఈ విషయం తెలిసిన అధికారులు ఒక్కరైగా నివ్వరాపోయారు.ముఖ్యంగా పిల్లలు ఇష్టంగా తినే కేక్ లో అధికంగా వినియోగించినట్లు సమాచారం.మరోవైపు కాలం చెల్లిన ఆహార పదార్థాలను బేకరీ లో వినియోగించినట్లు అధికారులు గుర్తించారు.ఇలా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.ఇన్నాళ్లు గుర్తుచప్పుడుగా సాగిన ఈ వాక్స్ బేకరీ తతంగాన్ని ఆహార భద్రత అధికారులు గుట్టు రట్టు చేయడంతో స్థానికులు అవాక్క య్యారు.పెద్దలేకాదు,పిల్లలు తినే ప్లమ్ కేకుల తయారీలో కూడా ఓల్డ్ మంత్ రమ్మను వినియోగించినట్లు అధికారులు గుర్తించారు.ఇవే కాదు ఇతర కెమికల్స్ వాడుతూ కేకులను తయారు చేసినట్లుగా అధికారులు పవర్కొన్నారు. కేవలం వారి స్వార్థం కోసం ఇలా అడ్డ దారులను తొక్కుతున్న వారికి అధికారులు ఊచాలు లెక్కించేలా చేయడంతో జనం మెచ్చుకుంటున్నారు.బేకరీ కి వెళ్లాలంటే కాస్త ఆలోచన చేయాల్సిన అవసరం మనందరి పై ఉంది..






# జర్నలిస్టుల హక్కులకై పోరడతాం

- అక్రెడిటేషన్ లు తగ్గిస్తే ఊరుకునేది లేదు.
- గజ్వేల్ లో టియుడబ్ల్యూజే జిల్లా సభ్యత్వ నమోదు.
- టి యు డబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ.

గజ్వేల్:05 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

అక్రిడేషన్లు తగ్గిస్తే ఊరుకునేది లేదని, జర్నలిస్టుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ అన్నారు.ఆదివారం గజ్వేల్ పట్టణం లో ఓ ప్రవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంనికీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయం లో జర్నలిస్టుల ఆరోగ్యం కొరకు రూ.35 కోట్ల సిఎం అర్ ఎఫ్ నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రం లో రూ. కోటి ఉన్న బడ్జెట్ ను వంద కోట్ల కు తీసుకువెళ్ళిన ఘనత నాటి ప్రభుత్వానిది అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పది వేల మంది జర్నలిస్టులకు శిక్షణ శిబిరాల తో వృత్తి నైపుణ్యాన్ని పెంచడం జరిగిందన్నారు.కరోనా కష్ట కాలంలో 450 మంది జర్నలిస్టులకు 20 వేల చొప్పున వైద్య ఖర్చుల నిమిత్తం ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 వెలు ఉన్న అక్రెడిటేషన్ కార్డులను 20 వెలకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు. దేశం లో ఎక్కడ లేని విధంగా డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ దే అని అల్లం నారాయణ అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ మాట్లాడుతూ సంస్థను నిర్మాణాత్మకంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో జర్నలిస్టుల వ్యతిరేక చర్యలకు ఈ ప్రభుత్వం పాల్పడితే పోరాటం కోసం సిద్ధమవ్వలని పిలుపునిచ్చారు.



అనంతరం గజ్వేల్ నియోజకవర్గ టి.యూ.డబ్ల్యూ.జే. కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గరిదాస్ నవీన్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బలరాజ్, కోశాధికారిగా రమేష్ లు ఎన్నిక కాగా, టెంజూ అధ్యక్షునిగా మీర్జా అహ్మద్ బేగ్, కార్యదర్శిగా సాయిబాబా లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీ డబ్ల్యూ ఉపాధ్యక్షులు హజారే, రాష్ట్ర కోశాధికారి యోగి తెంజు అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి జనరల్ సెక్రెటరీ రమణ, జర్నలిస్టులు కరుణాకర్, జహంగీర్, నరేష్, నాగరాజు, సుమారు వంద కు పైగా విలేకరులు పాల్గొన్నారు.






Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com